# తెలుగురాష్ట్రం

APTEL/2016/66202

తెలుగు దినపత్రిక

అమలాపురం | సంపుటి : 10 సంచిక : 106 | ఎడిటర్ : ఎ. రాజశేఖర్ | శుక్రవారం 06 జూన్ 2025 | పేజీలు 8 వెల : 5/-

published : Amalapuram Vol:10 Issue : 106 06-06-2025 Editor : A.RAJASEKHAR Pages : 8 Rs: 5/-




బెంగళూరు తొక్కిసలాట ..
కర్ణాటక ప్రభుత్వానికి
హైకోర్టు నోటీసులు

3లో..



## 'సిందూర్' మొక్కను నాటిన ప్రధాని

- అరావళీ గ్రీన్ వాల్ ప్రాజెక్ట్‌ను రీలాంచ్
- 24 జిల్లాలో మొక్కల పెంపకం
- నాలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు హాజరు

**న్యూఢిల్లీ జూన్ 05 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

ఢిల్లీలోని తన అధికార నివాస ప్రాంగణంలో 'సిందూర మొక్కను నాటారు ప్రధాని మోదీ. బంగ్లాదేశ్ విముక్తి కోసం 1971లో పాకిస్థాన్తో భారత్ చేసిన యుద్ధంలో ధైర్యసాహసాలు ప్రదర్శించిన మహిళా బృందం ఇచ్చిన ఈ మొక్కను.. పర్యావరణ దినోత్సవం సందర్భంగా నాటినట్లు స్వయంగా ప్రధాని ప్రకటించారు.. అందుకు సంబంధించిన ఫొటోలను 'ఎక్స్' వేదికగా పంచుకున్న ఆయన ప్రత్యేక పోస్టు పెట్టారు. "బంగ్లాదేశ్ విముక్తి కోసం పాకిస్థాన్తో భారత్ చేసిన యుద్ధంలో కచ్ కు చెందిన తల్లులు, సోదరీమణులు తమ వీర పరాక్రమాలను ప్రదర్శించారు. ఇటీవల నేను గుజరాత్లో పర్యటన చేసిన సమయంలో ఆ మహిళా బృందం నన్ను కలిసింది. అప్పుడే వారు నాకు ఈ మొక్కను

- తరువాయి 2లో..



## పర్యావరణ పరిరక్షణలో.. ఆదర్శంగా నిలుద్దాం..

ఏపీ సీఎం, టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు

- అమరావతిలో వెయ్యి మంది విద్యార్థులతో మొక్కలు నాటే కార్యక్రమం ప్రారంభం
- ఒకే రోజు రాష్ట్రవ్యాప్తంగా కోటి మొక్కలు, ఈ ఏడాది ఐదు కోట్ల మొక్కలు నాటాలని లక్ష్యం
- రాష్ట్రంలో 50 శాతం పచ్చదనం సాధించడమే ప్రభుత్వ ధ్యేయమన్న సీఎం
- ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ప్లాస్టిక్ నిర్మూలనపై దృష్టి
- గత ప్రభుత్వాల నిర్లక్ష్యం వల్లే పచ్చదనం తగ్గిందంటూ చంద్రబాబు విమర్శ

**అనంతవరం(అమరావతి) జూన్ 05 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

అడవులు, పర్యావరణ రక్షణ అందరి బాధ్యత.. దేశానికి ఆంధ్రప్రదేశ్ ఆదర్శంగా నిలవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పిలుపునిచ్చారు. అమరావతి పరిధిలోని అనంతవరంలో గురువారం జరిగిన ప్రపంచ పర్యావరణ దినోత్సవం – వనమహోత్సవం కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌తో కలిసి సీఎం పాల్గొన్నారు.. సభా

- తరువాయి 2లో..




పర్యావరణాన్ని కాపాడుకునేందుకు

## కార్యోన్ముఖులు కావాలి

తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి




**హైదరాబాద్ జూన్ 05 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కార్యోన్ముఖులు కావాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆయన తెలంగాణ సీఎంవో కార్యాలయం ద్వారా ఒక సందేశం విడుదల చేశారు. ప్రకృతిని మనం కాపాడితే అదే మనలను కాపాడుతుందని పేర్కొన్నారు. ఈ ఏడాది పర్యావరణ దినోత్సవ ప్రధానాంశమైన ప్లాస్టిక్ కాలుష్య నియంత్రణకు కట్టుబడి ఉందామని, ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నివారించే ప్రతిజ్ఞ తీసుకుందామని పిలుపునిచ్చారు. సహజ వనరుల సంపదను రాబోయే తరాలకు అందించాలన్నదే ప్రజా ప్రభుత్వ ధృక్పథమని పేర్కొన్నారు.

**ప్రతిజ్ఞ చేయాలి**

చెట్లను పెంచి, ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి.. మన ఆరోగ్యమే కాదు, మన భవిష్యత్ తరాల సంపూర్ణ ఆరోగ్యానికి పునాదులు వేద్దాం.. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ప్రతిజ్ఞ చేద్దాం.. అని సీఎం రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. కాగా, వర్షాకాలం మొదలవుతున్న నేపథ్యంలో కొత్తగా చెట్లు నాటే వన మహోత్సవం కార్యక్రమం ప్రారంభం కానున్న విషయం తెలిసిందే. గత ఏడాది అనుభవాలను దృష్టిలో ఉంచుకుని, ఈ ఏడాది మరింత పెద్ద ఎత్తున వన మహోత్సవం చేపట్టబోతున్నారు.

## భారీ ఎన్‌కౌంటర్

- పలువురు మావోయిస్టులు మృతి
- ఎన్ కౌంటర్ లో మావోయిస్ట్ కేంద్ర కమిటీ సభ్యుడు సుధాకర్ హతం



**చత్తీస్ ఘడ్: జూన్ 05 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

బీజాపూర్ జిల్లాలో గురువారం ఉదయం జరిగిన ఎన్‌కౌంటర్ లో మావోయిస్ట్ కీలక నేత హతమయ్యాడు.. అలాగే ఈ ఎన్‌కౌం టర్‌లో పలువురు మావో యిస్టులు మృతి చెందినట్లు సమాచారం. నేషనల్ పార్క్ అటవీ ప్రాంతంలో భారీగా మావోయిస్టులు ఉన్నట్లు భద్రతా బలగాలకు నిఘా వర్గాల నుంచి సమాచారం అందింది. దీంతో భద్రతా బలగాలు.. ఆ ప్రాంతానికి చేరుకొని కూంబింగ్ చేపట్టాయి. ఈ విషయాన్ని గమనించిన మావోయిస్టులు.. భద్రతా బలగాలపైకి కాల్పులు జరిపారు. దీంతో భద్రత బలగాలు ఎదురు కాల్పులకు దిగాయి. ఈ ఎన్‌కౌంటర్‌లో పలువురు మావోయిస్టులు మృతి చెందినట్లు భద్రతా బలగాలు చెబుతున్నాయి. కాగా మావోయిస్ట్ కీలక నేత, కేంద్ర కమిటీ సభ్యుడు సింహచలం అలియాస్ సుధాకర్ హతమయ్యాడు.. ఆయన తలపై రూ.50 లక్షలు రివార్డ్ ఉంది.. కాగా, సుధాకర్ హతమైన వార్తను భద్రతాదళాల అధికారి దృవీకరించారు.. ఈ ఘటన స్థలంలో అగ్రనేత మృత దేహంతోపాటు కొన్ని ఆయుధాలను భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నారు. మిగిలన వారి కోసం గాలిస్తున్నారు.

## ఊపందుకుంటున్న.. కరోనా..

- మళ్లీ కరోనా కలకలం...
- 24 గంటల్లో 564 కొత్త కేసులు.. ఏడుగురి మృతి
- భారత్‌లో మళ్లీ పెరుగుతున్న కరోనా కేసులు
- యాక్టివ్ కేసుల సంఖ్య 4,866కు చేరిక
- కేరళలో అత్యధికంగా 1,487 యాక్టివ్ కేసులు

దేశంలో కరోనా వైరస్ కేసులు మళ్లీ ఆందోళనకర స్థాయిలో పెరుగుతున్నాయి. గత కొద్ది రోజులుగా తగ్గుముఖం పట్టినట్లు కనిపించిన మహమ్మారి, ఇప్పుడు మళ్లీ విజృంభిస్తుండటంతో ప్రజల్లో భయాందోళనలు వ్యక్తమవుతున్నాయి. దేశవ్యాప్తంగా యాక్టివ్ కేసుల సంఖ్య గణనీయంగా పెరిగింది, మరణాలు కూడా నమోదవుతున్నాయి.



కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ వెల్లడించిన వివరాల ప్రకారం... నిన్నటి వరకు 4,302గా ఉన్న యాక్టివ్ కేసుల సంఖ్య, ఈరోజు 4,866కు చేరింది. కేవలం 24 గంటల వ్యవధిలో 564 కొత్త కేసులు నమోదవడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. ఇదే సమయంలో గత 24 గంటల్లో దేశవ్యాప్తంగా ఏడుగురు కోవిడ్ కారణంగా మరణించారు. మృతుల్లో ఢిల్లీకి చెందిన ఐదు నెలల చిన్నారి కూడా ఉండటం తీవ్ర విచారకరం. ఆ చిన్నారికి ముందే శ్వాసకోశ సమస్యలు ఉన్నట్లు అధికారులు తెలిపారు. మిగిలిన ఆరుగురు మృతులు వృద్ధులు కాగా, వీరు మధుమేహం, అధిక రక్తపోటు, న్యూమోనియా వంటి ఇతర ఆరోగ్య సమస్యలతో

- మిగతా 2లో..

వచ్చే ఏడాది నాటికి

## కోటి మొక్కలు నాటుదాం..

- డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్



**అనంతవరం(అమరావతి) జూన్ 05 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

వనమహోత్సవంలో పాల్గొన్న ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ మాట్లాడుతూ.. వచ్చే ఏడాది ఇదే రోజు నాటికి కోటి మొక్కలు నాటాలని సంకల్పం పెట్టుకున్నామన్నారు. అడవుల్లో కార్చిచ్చు ఆపే ప్రయత్నాలు చేయాలని, అటవీ పరిరక్షణ సమితి ఉద్యమకారులు అంకారావు అడవుల పరిరక్షణకు ఎన్నో ప్రయత్నాలు చేస్తున్నారని ప్రశంసించారు. గతంలో ఇంటి అడ్రెస్ కావాలంటే అదిగో.. ఆ మర్రిచెట్టు పక్కవీధిలో అనేవారు.. ఇప్పుడు అసలు అలాంటి పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తం చేశారు.. పర్యావరణ పరిరక్షణలో ఆంధ్రప్రదేశ్ తలమానికంగా ఉండాలని ఆకాక్షించారు.

**సుసంపన్నమైన ప్రకృతిని అందిద్దాం..**

పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అన్నారు.. భవిష్యత్ తరాలకి అందించాల్సిన గొప్ప బహుమతి శుభ్రమైన పర్యావరణమేనని

- తరువాయి 2లో..

తెలంగాణలో

## ఏడుగురు సీనియర్ ఐపీఎస్ అధికారుల బదిలీ

పోలీస్ అకాడమి డైరెక్టర్‌గా అభిలాష బిస్త్

**హైదరాబాద్ జూన్ 05 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**




మహిళా భద్రత విభాగం, సీఐడీ అదనపు డీజీగా చారు సిన్హా
ఎఫ్ఎస్ఎల్, సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరెక్టర్‌గా కొనసాగనున్న శిఖా గోయల్

తెలంగాణ ప్రభుత్వం ఏడుగురు సీనియర్ ఐపీఎస్ అధికారులను బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. పోలీస్ అకాడమీ డైరెక్టర్‌గా అభిలాష బిస్త్, మహిళా భద్రత విభాగం, సీఐడీ అదనపు డీజీగా చారు సిన్హా, చార్మినార్ రేంజ్ డీఐజీగా తఫ్సీర్ ఇక్బాల్ నియమితులయ్యారు. శిఖా గోయల్ ఎఫ్ఎస్ఎల్, సైబర్ సెక్యూరిటీ బ్యూరో

- తరువాయి 2లో..

## మసులా బీచ్ ఫెస్టివల్‌కు సర్వం సిద్ధం..





- సౌత్ ఇండియాలోనే అతిపెద్ద ఈవెంట్
- నాలుగు రోజులు పాటుగా నిర్వహణ..
- బీచ్ లో పలు క్రీడా పోటీలు

**మచిలీపట్నం, జూన్ 05 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

సౌత్ ఇండియాలోనే అతిపెద్ద బీచ్ ఫెస్టివల్ మసులా బీచ్ ఫెస్టివల్ కు సర్వం సిద్ధమైంది. నేటి నుంచి నాలుగు రోజుల పాటు అంగరంగ వైభవంగా నిర్వహించే ఈ బీచ్ ఫెస్టివల్ ను తిలకించేందుకు సుమారు 15లక్షల మంది

- తరువాయి 2లో..



## పోలీసింగ్‌లో ఏఐ

ఏపీ పోలీసుల సరికొత్త అడుగు!
- పోలీసింగ్‌లో కృత్రిమ మేధ వినియోగానికి ఏపీ పోలీసుల ప్రణాళిక
- ఈ నెల 27 నుంచి గుంటూరు ఆర్వీఆర్జేసి కళాశాలలో మూడు రోజుల ఏఐ హ్యాకథాన్
- ముఖ్యమైన 8 పోలీసు సమస్యలకు ఏఐ ద్వారా పరిష్కారాల అన్వేషణ

- మిగతా 3లో..

తెలుగురాష్ట్రం దినపత్రిక

# సంపాదకీయం

## తేలని చర్చలు.. తీరని ఉద్రిక్తతలు

ఉక్రెయిన్ రష్యా మధ్య శాంతి చర్చలకు ఒకవంక ప్రయత్నాలు జరుగుతుండగా, మరోవంక పరస్పరం దాడులు కొనసాగుతూనే ఉన్నాయి. టర్కీ మధ్యవర్తిత్వంలో రెండోసారి రెండు దేశాల ప్రతినిధుల మధ్య శాంతి చర్చలు జరిగినా గంటలోనే ఎటూ తేలకుండా ముగిసిపోయాయి. కాల్పుల విరమణ ప్రసక్తి లేకుండా యుద్ధఖైదీల మార్పిడిపై మాత్రం ఒప్పందం కుదుర్చుకున్నాయి. ఈ చర్చలకు 24 గంటల ముందు రష్యాపై ఉక్రెయిన్ ప్రయోగించిన వందలాది డ్రోన్లు ఆదివారం రష్యా సైనిక స్థావరాలు అయిదింటిలో భారీ విధ్వంసం సృష్టించాయి.

అంతకు ముందు రష్యా రెండుసార్లు ఉక్రెయిన్‌పై బాంబుల వర్షం కురిపించింది. రానురాను ఈ పరస్పర దాడుల పరిణామాలు ఎంతవరకు సాగుతాయో చెప్పలేం. రోజురోజుకూ ఉద్రిక్తతలు పెరుగుతున్నాయి. ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీకి మొదటినుంచి అండదండలుగా నిలుస్తున్న ఐరోపా దేశాలు రష్యా దూకుడుపై ఆగ్రహంతో ఉన్నాయి. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఎంత నచ్చచెప్పినా రష్యా అధ్యక్షుడు పుతిన్ దురాక్రమణలను, దాడులను ఆపడంలేదని వ్యాఖ్యానిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఉక్రెయిన్‌కు భారీ సంఖ్యలో డ్రోన్‌లను సరఫరా చేయడానికి బ్రిటన్ సిద్ధమవుతోంది. 2026 ఏప్రిల్ నాటికి ఉక్రెయిన్‌కు లక్ష డ్రోన్లు అందజేస్తామని బ్రిటన్ హామీ ఇచ్చింది. ఆ దేశానికి ఇచ్చే 4.5 బిలియన్ పౌండ్ల మిలిటరీ మద్దతులో ఈ 350 మిలియన్ పౌండ్ల డ్రోన్ ప్యాకేజీ భాగమని పేర్కొంది.

ఉక్రెయిన్ డ్రోన్లు రష్యాలోని 41 బాంబర్ విమానాలను ధ్వంసం చేసిన సంగతి తెలిసిందే. 2022 డిసెంబర్‌లో రష్యా భూభాగంలో ఉక్రెయిన్ తొలిసారి దాడులు మొదలు పెట్టింది. గత మూడేళ్లుగా డ్రోన్ల వినియోగంలో తన సామర్థ్యాన్ని ఉక్రెయిన్ మెరుగుపర్చుకుంది. ఉక్రెయిన్ డ్రోన్ల దాడి జరుగుతుందని, అపార నష్టం సంభవిస్తుందని రష్యా ఊహించలేదు. ఈ దాడుల్లో రష్యా టియు 95, టియు 120 విమానాలు విధ్వంసం అయ్యాయి. వీటిని రష్యా తిరిగి సమకూర్చుకోవాలంటే వేలాది కోట్ల రూబుళ్లు ఖర్చు పెట్టవలసి వస్తుందని నిపుణులు అంచనాగా చెబుతున్నారు. రష్యా దాడులవల్ల గత మూడేళ్లలో ఉక్రెయిన్ వేలాది మంది సైన్యాన్ని కోల్పోయినప్పటికీ పాశ్చాత్య దేశాల మద్దతుతో ఉక్రెయిన్ నిలబడగలుగుతోంది. నల్లసముద్రంలో రష్యా రణతంత్ర వ్యూహాలను ఛేదించడానికి డ్రోన్‌ల వినియోగంపైనే ఉక్రెయిన్ ఆధారపడుతోంది.

రష్యా అధ్యక్షుడు పుతిన్ దృష్టిలో జెలెన్‌స్కీ పిపీలికం. ఎలాగైనా జెలెన్‌స్కీని పాదాక్రాంతం చేసుకోవాలన్న కక్ష పుతిన్‌లో పోవడం లేదు. అందుకే కాల్పుల విరమణకు జెలెన్‌స్కీ అంగీకరించినా పుతిన్ ఒప్పుకోవడం లేదు. కాల్పులు విరమణ కావాలంటే అనేక షరతులను పుతిన్‌ముందుకు తీసుకు వస్తున్నారు. ఉక్రెయిన్‌లో తాము ఆక్రమించుకున్న భూభాగాలను విడిచిపెట్టాలని, నాటో కూటమిలో ఉక్రెయిన్ సభ్యత్వం పొందరాదని, భవిష్యత్తులో యుద్ధానికి సిద్ధపడబోమని లిఖితపూర్వక హామీ ఇవ్వాలని పుతిన్ ఆంక్షలు విధిస్తున్నారు. అసలు ప్రత్యక్షంగా తమతో చర్చలకు జెలెన్‌స్కీ సరిపోడని పుతిన్ అభిప్రాయం. రెండు దేశాల మధ్య యుద్ధం ప్రారంభమై 40 నెలలు గడుస్తోంది.

రెండు దేశాల మధ్య విసుగు, అలసట ఛాయలు కనిపిస్తున్నాయి. ఉక్రెయిన్ యుద్ధ భూమిలో అనేక సవాళ్లను ఎదుర్కొంటోంది. రష్యాతో పోలిస్తే ఉక్రెయిన్‌కు ఆయుధాల కొరత తీవ్రంగా ఉంది. ముఖ్యంగా గగనతల రక్షణ వ్యవస్థ లేకపోవడంతో రష్యా క్షిపణులు, డ్రోన్ల దాడులను తట్టుకోలేకపోతోంది. అందుకనే వినూత్నమైన డ్రోన్ దాడులను నిర్వహించడం ద్వారా తన దుర్బలత్వాలను భర్తీ చేయడానికి ప్రయత్నిస్తోంది. ఉక్రెయిన్ తన ఖేర్సన్ సిటీని కోల్పోయిన తరువాత తాను కోల్పోయిన భూభాగాల్లో 2022 నుంచి ఎలాంటి విజయాలను సాధించలేదు. గత ఏడాదిగా 5000 చదరపు కిలోమీటర్ల భూభాగాన్ని ఉక్రెయిన్ రష్యా వల్ల కోల్పోయింది. ఉక్రెయిన్ ముట్టడించిన కుర్స్‌ను రష్యా తిరిగి స్వాధీనం చేసుకోగలిగింది. రష్యా స్ప్రింగ్ (వసంత) దాడి ఇప్పుడు ఊపందుకోంది.

సుమీ రీజియన్‌లో భూభాగాలను ఆక్రమించుకుంటోంది. ఉక్రెయిన్ వారాంతపు రష్యా వైమానిక దాడులతో చుట్టుకుపోతోంది. దీనికితోడు సైనిక బలగాల తీవ్ర కొరత, అమెరికా అధ్యక్షుడు ట్రంప్ నేతృత్వంలో మద్దతు కొనసాగడంలో అనిశ్చితి ఇవన్నీ ఉక్రెయిన్‌కు తీరని ప్రతిబంధకాలుగా వెంటాడుతున్నాయి. మరోవంక రష్యాకు కూడా తమ ఇంధన వనరులపై ఉక్రెయిన్ డ్రోన్ దాడులను నివారించడం కష్టంగా కనిపిస్తోంది. అలాగే నల్లసముద్రంలోని రష్యా దళాలపై ఉక్రెయిన్ దాడులు కొనసాగుతున్నాయి. ఇప్పుడు వైమానిక స్థావరాలపై ఉక్రెయిన్ దాడులు చేయడం రష్యాకు కలవరం కలిగిస్తోంది. రష్యా యుద్ధ రంగంలో ఏమాత్రం దూకుడు పెంచినా ఉక్రెయిన్‌నుంచి ఎదురుదాడి తప్పదు.

ఇదే విధంగా యుద్ధం కొనసాగితే రెండు వైపులా అపార నష్టం తప్పదు. ట్రంప్ చొరవతో ప్రారంభమైన శాంతి చర్చలు కొద్దిపాటి పురోగతిని అందించాయి. ఈ సమయంలో ట్రంప్ తప్పుకోకూడదు. రష్యాకు చాలా కాలంగా ఫిర్యాదులు ఉన్నాయి. భవిష్యత్తు భద్రతా సమస్యలున్నాయి. ఇవన్నీ పరిష్కరించవలసి ఉంది. అయితే భవిష్యత్తులో తమపై దాడులు జరగకుండా ఉండేందుకు విశ్వసనీయమైన భద్రతా గ్యారంటీలను రష్యా నుంచి ఉక్రెయిన్ ఆకాంక్షిస్తోంది. ఈ విభేదాలను పరిష్కరించడంలోను, కాల్పుల విరమణ ఒప్పందం ఉభయ దేశాల మధ్య కుదర్చడం లోనూ కీలక సూత్రధారి అమెరికా ప్రభుత్వమే. ఇస్తాంబుల్‌లో రెండు దేశాల మధ్య రెండో విడత చర్చలు విఫలమైన నేపథ్యంలో కనీసం ఈ నెలాఖరులోగా రెండు దేశాల అధ్యక్షులు ప్రత్యక్షంగా చర్చలు జరిపితేనే పరిష్కారం లభిస్తుందని టర్కీ అధ్యక్షుడు ఎర్డోగాన్ చేసిన ప్రతిపాదన సమంజసమే అనిపిస్తోంది.



## 'సిందూర్' మొక్కను నాటిన ప్రధాని

అందించారు. పర్యావరణ దినోత్సవం సందర్భంగా మొక్కను నాటాను. ఈ మొక్కను నాటే గొప్ప అవకాశం నాకు దక్కినందుకు ఎంతో ఆనందంగా ఉంది. ఈ మొక్క మన దేశ మహిళా శక్తి, శౌర్యం, స్ఫూర్తికి బలమైన చిహ్నంగా నిలుస్తుంది" అని పేర్కొన్నారు మోదీ. అందుకు సంబంధించిన ఫొటోలను జత చేశారు.

**అరావళి ప్రాజెక్ట్..**

అంతర్జాతీయ పర్యావరణ దినోత్సవం సందర్భంగా దక్షిణ ఢిల్లీలో అరావళీ గ్రీన్ వాల్ ప్రాజెక్ట్‌ను రీలాంచ్ చేశారు ప్రధాని నరేంద్ర మోదీ. ఈ కార్యక్రమంలో భాగంగా ఏక్ పేడ్ మాకే నామ్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. దీనిలో భాగంగా భగవాన్ మహావీర్ వనస్థలి పార్క్‌లో మర్రిచెట్టును నాటారు . దేశంలో పచ్చదనం వెల్లివిరిసేలా ఎన్డీఏ ప్రభుత్వం చెట్లు నాటే కార్యక్రమాలను చేపట్టింది. ఇది ఇలా ఉంటే , అరావళీ పర్వత శ్రేణులు విస్తరించిన హర్యానా, రాజస్థాన్, గుజరాత్, ఢిల్లీ రాష్ట్రాల్లోని 29 జిల్లాల్లో చెట్లు పెంచి అడవులను పెంచి పర్యావరణ పరిరక్షణ లక్ష్యంతో కేంద్రం ఈ గ్రీన్ బెల్ట్ కార్యక్రమం కొనసాగిస్తోంది. ఈ ప్రాజెక్ట్ రీ లాంచింగ్ కార్యక్రమంలో నాలుగు రాష్ట్రాల సీఎంలు పంచుకున్నారు. ప్రధాని మోదీతో పాటు ఢిల్లీ సీఎం రేఖా గుప్తా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. హర్యానా సీఎం నాయబ్ సింగ్ సైనీ దాద్రిలో ఈ కార్యక్రమంలో పాల్గొనగా, గుజరాత్‌లో ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్ కేడాలో, రాజస్థాన్ సీఎం భజన్‌లాల్ శర్మ రామ్‌గర్‌లో ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అరావళి పర్వత శ్రేణుల వెంబడి 700 కిలో మీటర్ల పరిధిలో కొన్ని దశాబ్దాలుగా పర్యావరణ సమతుల్యత క్షీణిస్తున్న నేపథ్యంలో అరావళీ గ్రీన్ వాల్ ప్రాజెక్ట్‌కు తిరిగి ఊపిరిలూదుతోంది కేంద్రం. ఆఫ్రికాలోని పశ్చిమ సెనెగల్ నుంచి తూర్పు జిబౌటి వరకు అమలుచేస్తున్న 'గ్రేట్ గ్రీన్ వాల్' ప్రాజెక్ట్ ప్రేరణపొందిన భారత్ అరావళీ గ్రీన్‌వాల్ ప్రాజెక్ట్‌కు శ్రీకారం చుట్టింది. దీనికోసం మోదీ నేడు లాంచనంగా మొక్కను నాటి ఈ ప్రాజెక్ట్ ను రీలాంచ్ చేశారు..

## ఊపందుకున్న కరోనా..

బాధపడుతున్నారని సమాచారం. మహారాష్ట్రలో ముగ్గురు, ఢిల్లీ, కర్ణాటక రాష్ట్రాల్లో చెరో ఇద్దరు చనిపోయినట్లు అధికారిక గణాంకాలు చెబుతున్నాయి.ప్రస్తుతం కేరళ రాష్ట్రంలో అత్యధికంగా 1,487 యాక్టివ్ కేసులు ఉన్నాయి. ఆ తర్వాతి స్థానాల్లో ఢిల్లీ (562), పశ్చిమ బెంగాల్ (538), మహారాష్ట్ర (526), గుజరాత్ (508) రాష్ట్రాలు నిలిచాయి. దేశ రాజధాని ఢిల్లీలో ఒక్కరోజే 105 కొత్త కేసులు వెలుగుచూడటం గమనార్హం. ఈ ఏడాది ప్రారంభం నుంచి ఇప్పటివరకు మొత్తం 44 కోవిడ్ సంబంధిత మరణాలు నమోదయ్యాయని, వీరిలో ఎక్కువ మంది ఇతర అనారోగ్య సమస్యలు ఉన్నవారేనని ఆరోగ్య శాఖ అధికారులు తెలిపారు. ప్రస్తుతం నమోదవుతున్న కేసుల్లో చాలా వరకు స్వల్ప లక్షణాలతో ఉన్నాయని, బాధితులు హోమ్ కేర్‌లోనే కోలుకుంటున్నారని ఆరోగ్య అధికారులు చెబుతున్నారు. ప్రజలు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని తెలిపారు. అలాగే దగ్గినప్పుడు, తుమ్మినప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అనారోగ్యంగా ఉన్నప్పుడు రద్దీ ప్రదేశాలకు వెళ్లవద్దని సూచించారు. శ్వాసకోశ సంబంధిత లక్షణాలు కనిపిస్తే, పరిస్థితిని గమనిస్తూ, లక్షణాలు తీవ్రమైతే వెంటనే వైద్య సహాయం తీసుకోవాలని కోరారు. తప్పుడు సమాచారం, వదంతులు వ్యాప్తి చెందకుండా నిరోధించడానికి అధికారిక సమాచార వనరులపైనే ఆధారపడాలని అధికారులు ఈ సందర్భంగా ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నారు.

## వచ్చే ఏడాది నాటికి కోటి మొక్కలు నాటుదాం..

గుర్తు చేశారు. దీనికోసం అందరం చెట్లు నాటి పచ్చదనాన్ని పెంచుదామంటూ పిలుపునిచ్చారు. నీటి కాలుష్యాన్ని నివారిద్దాం.. నీటి వనరులను కాపాడుకుందాం.. వన్యప్రాణులను రక్షించుకుందాం.. జీవవైవిధ్యాన్ని పరిరక్షిద్దాం.. పర్యావరణాన్ని ప్రేమిద్దాం.. భవిష్యత్ తరాల భద్రతకై కృషి చేద్దామని అన్నారు. సుసంపన్నమైన ప్రకృతిని మన పిల్లలకు బహుమతిగా ఇద్దాం.. ఇది మన భూమి.. ఇది మన బాధ్యత అని పేర్కొన్నారు.

## తెలంగాణలో ఏడుగురు సీనియర్ ఐపీఎస్ అధికారుల బదిలీ

డైరెక్టర్‌గా కొనసాగనున్నారు. మెదక్ ఎస్పీగా డీవీ శ్రీనివాసరావు, ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీగా పాటిల్ కాంతిలాల్ సుభాష్, సౌత్ ఈస్ట్ జోన్ డీసీపీగా చైతన్యకుమార్ బదిలీ అయ్యారు.

## మసులా బీచ్ ఫెస్టివల్‌కు సర్వం సిద్ధం

పర్యాటకులు వస్తారన్న అంచనా నేపథ్యంలో అధికారులు విస్తృత ఏర్పాట్లు చేశారు. బీచ్ ఫెస్టివల్ లో నిర్వహించే పలు కార్యక్రమాల్లో పాల్గొనేందుకు సినీ ప్రముఖులు, బుల్లితెర నటులు, పలువురు కళాకారులు హాజరుకానున్నారు. ఈ ఫెస్టివల్ సందర్భంగా పలు క్రీడా పోటీలతో పాటు, వివిధ కళా రంగాలకు చెందిన ప్రముఖులు వారి ప్రదర్శనలను ఇవ్వనున్నారు. గురువారం సాయంత్రం 4గంటలకు నేషనల్ వాటర్ స్పోర్ట్స్ కార్యక్రమంతో ఈ ఫెస్టివల్ ఆరంభం కానుంది. పర్యాటక శాఖ, ఆంధ్రప్రదేశ్ క్రీడా ప్రాధికార సంస్థ, కృష్ణా జిల్లా అధికార యంత్రాంగం సంయుక్తంగా మచిలీపట్నం మంగినపూడి బీచ్?లో నిర్వహించే 'మసులా బీచ్ ఫెస్టివల్ %-% 2025 నేషనల్ వాటర్ స్పోర్ట్స్, బీచ్ వాలీబాల్, బీచ్ కబడ్డీ పోటీలను నిర్వహించనున్నారు.

### గేట్ వే ఆఫ్ అమరావతి :

దక్షిణ భారత దేశంలోనే అతిపెద్ద ఈవెంట్‌గా మసులా బీచ్ ఫెస్టివల్ ఉండనుంది. ఎమ్యూజ్ మెంట్, ఎంటర్ టైన్మెంట్, అడ్వెంచర్ స్పోర్ట్స్ కూడా నిర్వహిస్తున్నారు. హెలీ రైడ్, పారా గ్లైడింగ్, స్పీడ్ బోట్, జెట్ సీ, బంగీ లాంటి క్రీడలను కూడా ఏర్పాటు చేశారు. ఇక నేటి ఉదయం 9 గంటలకు క్రీడాకారుల ఆధ్వర్యంలో 60అడుగుల ఎత్తులో అమరావతి అసెంబ్లీ నమూనాతో ఏర్పాటు చేసిన గేట్ వే ఆఫ్ అమరావతిని ఆవిష్కరించారు.

### సాంస్కృతిక కార్యక్రమాలు:

ఇంక 100 అడుగుల జాతీయ జెండా ఆవిష్కరణతో వాటర్ స్పోర్ట్స్?ను ప్రారంభించనున్నారు. 6వ తేదీ సాయంత్రం నుంచి తెలుగు సినీ కళాకారులతో సాంస్కృతిక కార్యక్రమాలు, తెలుగు వారి రుచులు, ప్రత్యేకంగా బందరు రుచులు, ఇక్కడి సంస్కృతి, సంప్రదాయాలను ప్రపంచానికి తెలియజేసే లక్ష్యంతో సుమారు 100కి పైగా ఎగ్జిబిషన్ స్టాల్స్ ఏర్పాటు చేశారు.

### స్టాల్స్ ఏర్పాటు:

వివిధ ప్రాంతాల నుంచి ఈ పెస్టివల్?లో పాల్గొనేందుకు వచ్చే వారి కోసం కొండపల్లి, ఏటికొప్పాక బొమ్మలు, అలాగే పెడన, మచిలీపట్నం కలంకారీ వస్త్రాల స్టాల్, చిలకలపూడి బంగారం రోల్డ్ నగలు స్టాల్స్ ఏర్పాటు చేశారు. ప్రధానంగా 80 అడుగుల అమరావతి ఐకానిక్ నిర్మాణం, అసెంబ్లీ టవర్లు పర్యాటకులకు కనువిందు చేయనున్నాయి. 2018లో నిర్వహించిన బీచ్ ఉత్సవాలలో సుమారు 10 లక్షల మంది పాల్గొన్నారని, ఇప్పుడు 15 లక్షల వరకు పర్యాటకులు వచ్చే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు.

### వినోదాన్ని పంచెందుకు బుల్లితెర నటులు:

మంగినపూడి బీచ్ కళాఖండాలతో నిండిపోయింది. పర్యాటకులకు ఆహ్లాదాన్ని అందించేందుకు చేపలు, తిమింగలాలు, పీతలతో పాటు డాల్ఫిన్ ఆకృతులు ఏర్పాటు చేశారు. సందర్శకులు భారీగా రానున్న నేపథ్యంలో బీచ్?లో అమరావతి గేట్వే ఆకృతిని అత్యంత సుందరంగా తీర్చిదిద్దారు. ఈ బీచ్ ఫెస్టివల్?లో పర్యాటకులు వినోదాన్నిఅందించేందుకు పలువురు బుల్లితెర నటులు, గాయకులు రానున్నారు. వివిధ ప్రాంతాల నుంచి బీచ్ పెస్టివల్?కు వచ్చే సందర్శకుల కోసం మచిలీపట్నం బస్ స్టాండ్ నుంచి ప్రభుత్వం ఉచితంగా బస్సులు నడుపుతోంది. అలాగే ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా పోలీస్ యాంత్రంగా ప్రత్యేక చర్యలు చేపట్టింది.

### కబడ్డీ ఛాంపియన్ షిప్:

బీచ్ ఫెస్టివల?లో భాంగా 12వ జాతీయ స్థాయి బీచ్ కబడ్డీ ఛాంపియన్ షిప్ జరుగనుంది. ఈ ఛాంపియన్ షిప్‌లో 24 రాష్ట్రాల నుంచి పురుషుల, 21 రాష్ట్రాల నుంచి మహిళలా జట్లు పాల్గొనున్నాయి. సుమారు 600 మంది క్రీడాకారులు, నిర్వహకులు ఈ టోర్నిలో ప్రాతినిధ్యం వహించనున్నారు. లీగ్ కమ్ నాకౌట్ పద్ధతిలో టోర్ని జరుగనుంది. 3వ జాతీయస్థాయి కయాకింగ్ పోటీలను రాష్ట్రంలోనే తొలిసారిగా మచిలీపట్నం మంగినపూడి బీచ్?లో నిర్వహించనున్నారు.

### బీచ్ వాలీబాల్ పోటీలు:

మసులా బీచ్ ఫెస్ట్-2025లో భాగంగా బీచ్ వాలీబాల్ పోటీలు నిర్వహించనున్నారు. ఈ పోటీల్లో 8 పురుషుల, 4 మహిళల జట్లు పాల్గొననున్నాయి. లీగ్ కమ్ నాకౌట్ పద్ధతిలో పోటీలు జరుగనున్నాయి. విజయనగరం, శ్రీకాకుళం, విశాఖపట్నం, తూర్పు గోదావరి, కృష్ణా, గుంటూరు, ప్రకాశం, కడప జిల్లాల నుంచి పురుషుల జట్లు, విశాఖపట్నం, పశ్చిమ గోదావరి, కృష్ణా, గుంటూరు జిల్లాల నుండి మహిళల జట్లు ప్రాతినిధ్యం వహిస్తున్నాయి.

# పర్యావరణ పరిరక్షణలో.. ఆదర్శంగా నిలుద్దాం..

(మొదటి పేజీ నుంచి తరువాయి)

ప్రాంగణంలో ఏర్పాటైన స్టాళ్లను పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా పర్యావరణ దినోత్సవానికి గుర్తుగా మొక్కలు నాటారు. అనంతరం చంద్రబాబు మాట్లాడుతూ%Ô% నల్లమల అడవుల పరిరక్షణకు జీవితం అంకితం చేసిన వ్యక్తి అంకారావు అని గుర్తుచేశారు. అడవుల రక్షణ అందరి బాధ్యత అన్నారు.

**క్లీన్ ఎనర్జీ తీసుకొస్తున్నాం..**

అమరావతిలో కూడా రకరకాల గార్డెన్స్ ఏర్పాటు చేస్తున్నామని సీఎం చంద్రబాబు అన్నారు. మియావాకి తరహాలో గార్డెనింగ్ ఉంటుందన్నారు. రైతులకు కుసుమ పథకంలో బోర్ వెల్ ఏర్పాటు జరుగుతుందని తెలిపారు. పంటలు, ఇళ్లకు కరెంట్ వాడుకునే అవకాశం ఉంటుందని వెల్లడించారు. కరెంట్ విషయంలో స్పష్టత ఉందని క్లీన్ ఎనర్జీ రావాలన్నారు. మరోవైపు ఈనెల 21న విశాఖలో అంతర్జాతీయ యోగా డే జరుగుతుందని, దీనికోసం ప్రధాని మోడీ వస్తున్నారని తెలిపారు.

**ప్రత్యేకంగా రీసైక్లింగ్ పాలసీ..**

రీసైక్లింగ్‌పై ప్రత్యేక పాలసీ తీసుకురావాలని ఉన్నతాధికారులను ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. రీసైక్లింగ్ అంశంలో శాఖల మధ్య సమన్వయం అవసరమని పేర్కొన్నారు. రాజధాని అమరావతిలో పచ్చదనం పెంచేందుకు ప్రధాని మోడీ చేసిన సూచనలను పరిగణనలోకి తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. మియావాకీ గార్డెన్ల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని దిశానిర్దేశం చేశారు. మలేషియా, సింగపూర్, సౌత్ కొరియా, జపాన్, అమెరికాలో మియావాకీ విధానాలపై దృష్టి సారించాలని ఉన్నతాధికారులను కోరారు.



నిలవాల్సిన అవసరం ఉందని ఉద్ఘాటించారు.

**ఒకే రోజు కోటి మొక్కలు, ఏడాదికి ఐదు కోట్లు లక్ష్యం**

ఈరోజు ఒక్కరోజే రాష్ట్రవ్యాప్తంగా కోటి మొక్కలు నాటుతున్నామని, ఈ సంవత్సరం మొత్తంగా ఐదు కోట్ల మొక్కలు నాటాలనేది ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. "ఈరోజు మీరు చేసిన కార్యక్రమం అమరావతిలో ఒక చరిత్ర సృష్టించబోతుంది. మన మిత్రులు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ గారు చెప్పినట్టు ఒక కోటి చెట్లను నేడు నాడుతున్నాం. ఈ సంవత్సరం ఐదు కోట్ల మొక్కలు నాటబోతున్నాం" అని వివరించారు. రాష్ట్రంలో 50 శాతం పచ్చదనం (గ్రీన్ కవర్) సాధించడమే అంతిమ లక్ష్యమని, ఇది సాకారమైతే దాని ప్రభావం ఎంతో గొప్పగా ఉంటుందని, ఈ విషయంలో దేశానికే కాకుండా ప్రపంచానికే మనం ఆదర్శంగా





**పర్యావరణ దినోత్సవం - ప్లాస్టిక్ కాలుష్య నిర్మూలన**

1972 నుంచి జూన్ 5వ తేదీన ఐక్యరాజ్యసమితి ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని గుర్తు చేస్తూ, ఈ ఏడాది 'ప్లాస్టిక్ కాలుష్యాన్ని అంతం చేయండి' అనే థీమ్‌తో కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్లాస్టిక్ కాలుష్యాన్ని పూర్తిగా నియంత్రించి, రీసైకిల్ వంటి పద్ధతుల ద్వారా దానిని ఎలా ఉపయోగించాలనే విషయంపై ప్రజల్లో అవగాహన పెంచడమే దీని ఉద్దేశమని చంద్రబాబు అన్నారు.



**రాష్ట్రంలో పచ్చదనం - ప్రస్తుత పరిస్థితి, భవిష్యత్ ప్రణాళిక**

ప్రస్తుతం రాష్ట్రంలో 36,742 చదరపు కిలోమీటర్ల అటవీ ప్రాంతం ఉందని, ఇది రాష్ట్ర మొత్తం విస్తీర్ణంలో 22.96 శాతం అని చంద్రబాబు తెలిపారు. "మన రాష్ట్రానికి ఒక పెద్ద అడ్వాంటేజ్ ఏంటంటే, రాయలసీమలో నల్లమల అడవులు ఉన్నాయి. రాయలసీమలో హార్టికల్చర్ పెద్ద ఎత్తున అభివృద్ధి చెందుతోంది. దీనివల్ల మైదాన ప్రాంతాల్లో కూడా చెట్లు పెరుగుతున్నాయి, పచ్చదనం వృద్ధి చెందింది" అని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో మొత్తం గ్రీన్ కవర్ 30.05 శాతంగా ఉందని, దీనిని 50 శాతానికి తీసుకెళ్లడమే అందరి లక్ష్యమని పునరుద్ఘాటించారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం చెట్లు నాటడంపై అవగాహన లేకుండా వ్యవహరించిందని, కేవలం ఫోటోల కోసమే మొక్కలు నాటి వదిలేసేవారని విమర్శించారు. ఆ తర్వాత వచ్చిన ప్రభుత్వం కూడా చెట్ల పెంపకంపై శ్రద్ధ చూపలేదని, చెట్ల వల్ల ఉపయోగం తెలియక నరకడానికే ప్రాధాన్యత ఇచ్చిందని ఆయన ఆరోపించారు. తమ ప్రభుత్వం మాత్రం పచ్చదనానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని, ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని చంద్రబాబు పిలుపునిచ్చారు.



# పోలీసింగ్‌లో ఏఐ

- ఏపీ పోలీసుల సరికొత్త అడుగు!
- పోలీసింగ్‌లో కృత్రిమ మేధ వినియోగానికి ఏపీ పోలీసుల ప్రణాళిక
- ఈ నెల 27 నుంచి గుంటూరు ఆర్వీఆర్జేసి కళాశాలలో మూడు రోజుల ఏఐ హ్యాకథాన్
- టెక్నాలజీ భాగస్వామిగా ఫోర్‌సైట్ ఏఐ సంస్థ
- ముఖ్యమైన 8 పోలీసు సమస్యలకు ఏఐ ద్వారా పరిష్కారాల అన్వేషణ
- సైబర్ క్రైమ్స్, సోషల్ మీడియా పర్యవేక్షణ, కాల్ డేటా విశ్లేషణపై దృష్టి
- పరిశోధన వేగవంతం, పౌర సేవలు మెరుగుపరచడం లక్ష్యం



**ఆంధ్రప్రదేశ్ పోలీసు శాఖ నేరాల ఛేదనలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవడంలో ఎప్పుడూ ముందుంటుంది. ఈ క్రమంలోనే, ఇప్పుడు మరో కీలక ముందడుగు వేస్తూ, పోలీసు వ్యవస్థలో కృత్రిమ మేధ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ( ఏఐ) వినియోగాన్ని పెంచేందుకు సిద్ధమైంది. ఇందులో భాగంగా ఈ నెల 27వ తేదీ నుంచి గుంటూరులోని ఆర్వీఆర్ అండ్ జేసీ ఇంజనీరింగ్ కళాశాలలో మూడు రోజుల పాటు "ఏఐ హ్యాకథాన్" నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి ఫోర్‌సైట్ ఏఐ సంస్థ సాంకేతిక భాగస్వామిగా వ్యవహరిస్తోంది. పోలీసు వ్యవస్థ ఎదుర్కొంటున్న సవాళ్లకు ఏఐ ద్వారా ఎలాంటి పరిష్కారాలు తీసుకురావచ్చనే అంశాలపై ఫోర్‌సైట్ ఏఐ సీఈఓ సూర్య పలు కీలక విషయాలు వెల్లడించారు.**

పోలీసింగ్ రంగంలో ఎదురవుతున్న క్లిష్టమైన సమస్యలను గుర్తించి, వాటికి ఏఐ ఆధారిత పరిష్కారాలను కనుగొనడమే ఈ హ్యాకథాన్ ముఖ్య ఉద్దేశ్యమని ఫోర్‌సైట్ ఏఐ సీఈఓ సూర్య తెలిపారు. "సుమారు 30 మంది ఐపీఎస్ అధికారులతో చర్చించి, పోలీసింగ్‌లో అధిక ప్రాధాన్యత కలిగిన ఎనిమిది కీలక సమస్యలను గుర్తించాం. ఈ సమస్యలకు పరిష్కారాలు కనుగొనేందుకు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఏఐ రంగంలో పనిచేస్తున్న మల్టీనేషనల్ కంపెనీలు, స్టార్టప్‌లు, ఇతర సంస్థలకు ఇది ఒక గొప్ప అవకాశం" అని ఆయన అన్నారు. ఈ హ్యాకథాన్ ద్వారా వారు తమ నైపుణ్యాలను ప్రదర్శించడమే కాకుండా, ఆంధ్రప్రదేశ్ పోలీసులకు తమ సేవలు అందించినట్లవుతుందని సూర్య పేర్కొన్నారు. కార్యక్రమం జరిగే మూడు రోజులు సుమారు 30 మంది ఐపీఎస్ అధికారులు పాల్గొనే బృందాలకు మార్గనిర్దేశం చేస్తారని ఆయన వివరించారు.

ప్రస్తుతం పోలీసు శాఖ ఎదుర్కొంటున్న ప్రధాన సవాళ్లలో సైబర్ నేరాలు, కాల్ డేటా విశ్లేషణ, సోషల్ మీడియా దుర్వినియోగం వంటివి ఉన్నాయని సూర్య తెలిపారు. "కాల్ డేటా విశ్లేషణకు ప్రస్తుతం చాలా సమయం పడుతోంది. ఏఐ ద్వారా దీన్ని వేగంగా పూర్తిచేసి, నేర పరిశోధనలో కీలక సమాచారం పొందవచ్చు. అలాగే, సోషల్ మీడియాలో విద్వేషపూరిత వ్యాఖ్యలు, తప్పుడు ప్రచారాల వల్ల శాంతిభద్రతల సమస్యలు తలెత్తుతున్నాయి. ఇలాంటి వాటిని ఏఐ ద్వారా పర్యవేక్షించి, భారత ప్రభుత్వ 69ఏ నిబంధనల ప్రకారం సంబంధిత సోషల్ మీడియా సంస్థలకు, ప్రభుత్వ విభాగాలకు ఆటోమేటిక్‌గా నోటీసులు పంపే వ్యవస్థను అభివృద్ధి చేయవచ్చు" అని ఆయన వివరించారు. దీనివల్ల సమాచారం వేగంగా చేరడం, నేరాలకు పాల్పడే వారిని గుర్తించడం సులభతరం అవుతుందని అన్నారు.

నేర పరిశోధనలో భాగంగా సంఘటనా స్థలం స్కెచ్ గీయడం, ఆధారాల సేకరణ వంటివి కూడా ఏఐ ద్వారా మరింత కచ్చితంగా, వేగంగా చేయవచ్చని సూర్య తెలిపారు. "ఒక సంఘటన జరిగినప్పుడు, ఆ ప్రాంతం ఫోటోలు తీసి ఇస్తే, ఏఐ దాని ఆధారంగా త్రీడీ స్కెచ్‌ను రూపొందించి, కేస్ డైరీలో చేర్చడానికి, విశ్లేషణకు ఉపయోగపడుతుంది. ఇది ఇన్వెస్టిగేషన్ అధికారికి ఎంతో సహాయకారిగా ఉంటుంది" అని ఆయన పేర్కొన్నారు. అనుమానితుల ఆస్తుల వివరాలు, సెల్ ఫోన్ టవర్ లొకేషన్ల ద్వారా వారు సంఘటనా స్థలంలో ఉన్నారా లేదా అనే నిర్ధారణ వంటివి కూడా ఏఐ ద్వారా సులభంగా తెలుసుకోవచ్చని సూర్య వివరించారు.

పౌరులకు మెరుగైన సేవలు అందించేందుకు కూడా ఏఐ ఉపయోగపడుతుందని ఆయన అన్నారు. "ఒక పౌరుడు ఫిర్యాదు చేసిన తర్వాత, దాని పురోగతి తెలుసుకోవడానికి పోలీస్ స్టేషన్ చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా, వారి ఫోన్‌కే ఆటోమేటిక్‌గా అప్‌డేట్స్ వచ్చేలా ఏఐ ఏజెంట్లను రూపొందించవచ్చు. వారి ప్రశ్నలకు సమాధానాలు కూడా ఈ ఏజెంట్ల ద్వారా పొందవచ్చు" అని సూర్య తెలిపారు.

ఈ హ్యాకథాన్ అనంతరం, ఎంపిక చేసిన కొన్నియూజ్ కేసులను పూర్తిస్థాయి ప్రాజెక్టులుగా మార్చే ఆలోచన ఉందని సూర్య వెల్లడించారు. "భారత ప్రభుత్వ 'ఇండియా ఏఐ' సంస్థ సహకారంతో, డీజీపీ గారి దిశానిర్దేశంలో ఈ ప్రాజెక్టులను ముందుకు తీసుకెళతాం" అని ఆయన తెలిపారు. ఈ హ్యాకథాన్‌లో పరిశ్రమ వర్గాలు, పోలీసులతో పాటు విద్యాసంస్థలను కూడా భాగస్వాములను చేస్తున్నట్లు సూర్య చెప్పారు. గుంటూరు పరిసర ప్రాంతాల్లోని ఆర్వీఆర్ అండ్ జేసీ, వీవీఐటీ, వెట్, ఎస్ఆర్ఎం, కేఎల్ యూనివర్సిటీ వంటి విద్యాసంస్థల విద్యార్థులకు కూడా ఇందులో పాలుపంచుకునే అవకాశం కల్పించామని, వారికి జనరేటివ్ ఏఐపై శిక్షణ కూడా ఇచ్చామని ఆయన అన్నారు. దీనివల్ల విద్యార్థుల నైపుణ్యాలు కూడా మెరుగుపడతాయని సూర్య ఆశాభావం వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమం ద్వారా ఆంధ్రప్రదేశ్ పోలీసు వ్యవస్థ ఆధునీకీకరణ చెందడమే కాకుండా, భవిష్యత్తులో దేశంలోని ఇతర రాష్ట్రాల పోలీసులకు కూడా ఏఐ వినియోగంలో ఒక మార్గదర్శకంగా నిలుస్తుందని సూర్య ధీమా వ్యక్తం చేశారు.



# బెంగళూరు తొక్కిసలాట.. కర్ణాటక ప్రభుత్వానికి హైకోర్టు నోటీసులు

**ఆర్సీబీ విజయోత్సవాల్లో 11 మంది మృతి, 30 మందికి పైగా గాయాలు**

**బెంగళూరు తొక్కిసలాట ఘటనపై కర్ణాటక హైకోర్టు సుమోటో విచారణ**
**రాష్ట్ర ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసిన ఉన్నత న్యాయస్థానం**
**తదుపరి విచారణను జూన్ 10వ తేదీకి వాయిదా**



రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్సీబీ) ఐపీఎల్ విజయోత్సవాల సందర్భంగా చిన్నస్వామి స్టేడియం వద్ద జరిగిన తొక్కిసలాట ఘటన తీవ్ర కలకలం రేపిన సంగతి తెలిసిందే. ఈ దుర్ఘటనకు సంబంధించి కర్ణాటక ప్రభుత్వానికి రాష్ట్ర హైకోర్టు గురువారం నోటీసులు జారీ చేసింది. ఈ విషయాన్ని సుమోటోగా విచారణకు స్వీకరించిన న్యాయస్థానం, ప్రభుత్వ తీరుపై ఆరా తీసింది. అడ్వకేట్ జనరల్ సమర్పించిన స్టేటస్ రిపోర్ట్‌ను పరిగణనలోకి తీసుకున్నామని హైకోర్టు ధర్మాసనం వెల్లడించింది. "మేము మా అభిప్రాయాలను అడ్వకేట్ జనరల్‌కు తెలియజేశాం. ఆయన దాఖలు చేసిన స్టేటస్ రిపోర్ట్‌ను రికార్డులోకి తీసుకున్నాం. ఈ సుమోటో కేసును రిట్ పిటిషన్‌గా నమోదు చేయాలని రిజిస్ట్రీని ఆదేశిస్తున్నాం" అని కోర్టు వ్యాఖ్యానించింది. ఈ కేసు తదుపరి విచారణను జూన్ 10వ తేదీ మంగళవారానికి వాయిదా వేసింది. చిన్నస్వామి స్టేడియం వద్ద వేలాది మంది అభిమానులు గుమికూడటంతో తొక్కిసలాట చోటుచేసుకుంది. ఈ దురదృష్టకర ఘటనలో 11 మంది ప్రాణాలు కోల్పోగా, 30 మందికి పైగా గాయపడ్డారు. ఘటన అనంతరం ముఖ్యమంత్రి సిద్ధరామయ్య మృతుల కుటుంబాలకు తక్షణమే రూ.10 లక్షల చొప్పున పరిహారం ప్రకటించారు. గాయపడిన వారికి ఉచితంగా వైద్య సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు. అంతేకాకుండా, ఈ ఘటనపై మేజిస్టీరియల్ విచారణకు కూడా ఆదేశించారు. ఇంత భారీ సంఖ్యలో ప్రజలు వస్తారని ప్రభుత్వం ఊహించలేకపోయిందని ఆయన అన్నారు. ఈ విషాద ఘటనపై రాజకీయంగా తీవ్ర దుమారం రేగింది. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, సరైన ఏర్పాట్లు చేయకపోవడం వల్లే ఈ దుర్ఘటన జరిగిందని ప్రతిపక్ష నేతలు తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. ఈ దుర్ఘటన "హృదయ విదారకం" అని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వ్యాఖ్యానించారు. మరోవైపు, జేడీ(ఎస్), బీజేపీ నేతలు మాత్రం ఇది రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యమేనని ఆరోపిస్తూ, బాధ్యుల రాజీనామాకు డిమాండ్ చేశారు. ఈ ఘటనపై ప్రస్తుతం ఉన్నత న్యాయస్థానం జోక్యం చేసుకోవడంతో ప్రభుత్వ స్పందన ఎలా ఉంటుందో వేచి చూడాలి.

# రైతులకు మెరుగైన సేవలు అందించాలి

**మంత్రివర్యులు కింజరాపు అచ్చెన్నాయుడు ప్రభుత్వ చీఫ్ విప్ జీవి**



**గుంటూరు జూన్ 5(తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

చైర్మన్ మక్కెన మల్లికార్జునరావు ప్రమాణ స్వీకార మహోత్సవానికి వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు కింజరాపు అచ్చెన్నాయుడు ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ శాసనసభ్యులు జీవి ఆంజనేయులు హాజరయ్యారు. ప్రమాణ స్వీకారం అనంతరం మక్కెన మల్లికార్జునరావు అభినందించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ సహకార బ్యాంకు ద్వారా రైతులకు మెరుగైన సేవలు అందించాలని కోరారు. సహకార బ్యాంక్ రైతులకు ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధి పొందుతారని, బ్యాంకు ద్వారా రుణాలు, మరియు బీమా ఇతర సామాజిక రక్షణ సౌకర్యాలు అందుతాయని నూతనంగా ఎన్నికైన జిడిసిసి బ్యాంకు చైర్మన్ మక్కెన మల్లికార్జునరావు రైతుల అవసరాలకు అనుగుణంగా తగిన సేవలందించి వ్యవసాయ అభివృద్ధికి, రైతు అభ్యున్నతికి పాటుపడాలని కోరారు. ఈ కార్యక్రమము ఎమ్మెల్యేలు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# గోవధపై చట్టపరమైన అవగాహన



**జగ్గయ్యపేట, జూన్ 5 (తెలుగురాష్ట్రం విలేకరి):**

బక్రీద్ సందర్భంగా జగ్గయ్యపేట పట్టణ సబ్ ఇన్స్పెక్టర్ రాజు స్థానిక ముస్లిం పెద్దలతో ఒక సమావేశం నిర్వహించారు. ముఖ్యంగా గోవధకు సంబంధించిన చట్టపరమైన సమస్యల గురించి వారికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం ప్రతినిధులు పాల్గొన్నారు.

# విగ్రహాలు తొలగించబోం అఖిలపక్ష సమావేశంలో ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ స్పష్టీకరణ

**రాజమహేంద్రవరం సిటీ, జూన్ 5(తెలుగురాష్ట్రం ప్రతినిధి):**




గోదావరి గట్టు వెంబడి ఉన్న 13 మహనీయుల విగ్రహాలను తొలగించబోమని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ స్పష్టం చేశారు. గురువారం స్థానిక పేపర్ మిల్లు వద్ద కృష్ణ సాయి కల్యాణమండపంలో రాజమండ్రి వారసత్వ సంపద పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అఖిలపక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు.న్యాయవాది మద్దూరి శివ సుబ్బారావు అధ్యక్షుత వహించారు.జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు టీకే విశ్వేశ్వర రెడ్డి సమన్వయ కర్తగా వ్యవహరించారు.ఈ సందర్భంగా ఆది రెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ గోదావరి గట్టు సుందరీకరణ పేరుతో రివర్ ఫ్రంట్ నిర్మాణం జరుగుతున్న క్రమంలో అక్కడ ఉన్న విగ్రహాలను తొలగిస్తారని వస్తున్న వార్తలను ప్రస్తావించారు.ఆ విగ్రహాలను అన్నిటినీ ఒకటే యూనిఫాం గా ఉంచుతామని చెప్పారు. విగ్రహాల ఏర్పాటులో డామేజ్ జరిగితే ఆ స్థానే కొత్త విగ్రహాలను ఏర్పాటు చేస్తామని తెలిపారు.రివర్ ఫ్రంట్ నిర్మాణం వల్ల పిండాల రేవు ఉనికికి ఎలాంటి ఇబ్బంది లేకుండా గోశాల పక్కన ఉన్న స్థలంలో అపర కర్మల నిర్వహణకు ఏర్పాట్లు చేస్తున్నామని ప్రకటించారు.పురోహితుల వృత్తికి గానీ,శ్రాద్ధ కర్మలు నిర్వహించుకునే వారికి గాని రివర్ ఫ్రంట్ నిర్మాణం సమస్య కాకుండా చూస్తామని హామీ ఇచ్చారు.హేవ్ లాక్ వంతెనను చారిత్రక, పర్యాటక ప్రాంతంగా చేసేందుకు రూ 100 కోట్లతో టెండర్ ప్రక్రియ పూర్తి అయ్యిందని, దానికి అనుబంధంగా 50 కోట్లతో ఘాట్లను అభివృద్ధి చేస్తామని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు.జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు టీకే విశ్వేశ్వర రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో చొరవ చూపి పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం కేంద్ర కార్యాలయాన్ని రాజమండ్రికి తీసుకు రావడం అభినందనీయమన్నారు .రానున్న గోదావరి పుష్కరాలకు లక్షల సంఖ్యలో యాత్రికులు రానున్నందున , ఆ మేరకు వేగంగా నగర అభివృద్ధి జరగాలంటే , కార్పోరేషన్ ఎన్నికలు వెంటనే జరిపించాలని డిమాండ్ చేశారు.బొమ్మూరులో నిర్మితమైన సైన్సు మ్యూజియంను ప్రారంభించాలని కోరారు.చెత్త నుంచి విద్యుత్తును ఉత్పత్తి చేసే ప్లాంటును రాజమండ్రిలోనే తొలుత ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అందుకు అవసరమైన ముడిపదార్థాలు నగరంలో ఎక్కువగా ఉన్నాయని విశ్వేశ్వర రెడ్డి పేర్కొన్నారు.ఈ నెల 21న ఉపాధ్యాయులు, విద్యార్థులతో కలిసి 5 వేల మందితో ఒకే చోట యోగా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమానికి అందరూ తరలి రావాలని కోరారు.వైఎస్ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి, మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్ మాట్లాడుతూ మోరంపూడి ఫ్లైఓవర్ అనుకుని ఉన్న ప్రదేశంలో సర్వీస్ రోడ్డు వేయాలని,అలాగే ఫ్లై ఓవర్ పై వీధి దీపాలు వేయాలని డిమాండ్ చేశారు.సీపీఐ జిల్లా కార్యదర్శి టి.మధు మాట్లాడుతూ గోదావరి గట్టుపైన మాజీ ఎమ్మెల్యే చిట్టూరి ప్రభాకర చౌదరి విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని కోరారు.సీపీఎం జిల్లా కార్యదర్శి టి.అరుణ్ మాట్లాడుతూ వర్షం ముంపుపై చర్యలు చేపట్టాలని, తాగు నీటి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ఈ మేరకు పలు తీర్మానాలను అఖిలపక్ష సమావేశం ఆమోదించింది. ఆ మేరకు వాటిని మున్సిపల్ కమిషనర్ ను కలిసి వినతి చేస్తామని చెప్పారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే రౌతు సూర్యప్రకాశరావు,పంతం కొండలరావు, పరిరక్షణ సమితి కార్యవర్గ సభ్యులు దేశి రెడ్డి బలరామ నాయుడు , విగ్రహాల పరిరక్షణ కన్వీనర్ మాదేటి రవి ప్రకాష్,ఆంధ్ర కేసరి యువజన సమితి కన్వీనర్ మాదిరాజు శ్రీనివాస్,సానబోయి రామారావు, ఎల్.వి.ప్రసాద్,కె.కె.సంజీవ రావు, అబ్దుల్లా షరిష్, అసదుల్లా అహ్మద్, దూర్వాసుల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# డీఎస్సీ అభ్యర్థులకు ఆర్టీసీ రిక్వెస్ట్ స్టాపు సదుపాయం



**అమలాపురం, జూన్ 5(తెలుగురాష్ట్రం విలేకరి):**

6వ తేదీ నుంచి ప్రారంభం అగుచున్న డీ.ఎస్.సీ పరీక్షలకు సంబంధించి బి.వి.సి ఇంజనీరింగ్ కాలేజ్, భట్లపాలెం, శ్రీనివాస ఇంజనీరింగ్ కాలేజ్, చెయ్యేరు లలో పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినందున ఏపీఎస్ఆర్టీసీ వారు ఆయా రూట్లలో తిరిగే బస్సుల సిబ్బందికి పరీక్షల నిమిత్తం హాజరయ్యే అభ్యర్థులకు ఏ విధమైన అసౌకర్యం కలగకుండా తగు సూచనలు చేశారు ఏపీఎస్ఆర్టీసీ, కోనసీమ జిల్లా ప్రజా రవాణా అధికారి ఎస్.టి.పి రాఘవ కుమార్. రెండు పరీక్ష కేంద్రాలను శనివారం నాడు ఆయన సందర్శించి ఆయా కాలేజీల సమీపంలో రిక్వెస్ట్ స్టాపులను ఏర్పాటు చేశారు. ఈ మేరకు పేరూరు వై-జంక్షన్ కు వెళ్ళు దారిలో బీ.వీ.సీ ఇంజనీరింగ్ కాలేజ్ భట్లపాలెం జంక్షన్ వద్ద గల విజయదుర్గా హెూమ్ నీడ్స్ %ఽ% ఫర్నిచర్ షాపు ప్రక్కన, శ్రీనివాస ఇంజనీరింగ్ కాలేజ్ చెయ్యేరు వద్ద రిక్వెస్ట్ స్టాపు బోర్డులను ఏర్పాటు చేశారు. జిల్లా పరిధిలోని నాలుగు డిపోలకు సంబంధించిన అధికారులకు, సిబ్బందికి కూడా సూచనలు ఇచ్చారు. కావున డీఎస్సీ అభ్యర్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. డీఎస్సీ పరీక్షలకు హాజరవుతున్న అభ్యర్థులకు అభినందనలు తెలిపారు.

# పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

## - జాయింట్ కలెక్టర్ నిషాంతి- అమలాపురంలో ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం

## స్థానిక గడియార స్తంభం వద్ద "హరితాంధ్రప్రదేశ్ "



**అమలాపురం, జూన్ 05 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మేము సైతం అంటూ ప్లాస్టిక్ వినియోగం తగ్గించే మార్గాలను అన్వేషించి ప్రత్యామ్నాయ మార్గాలను ఆచరించాలని అంబేద్కర్ కోనసీమ జిల్లా జాయింట్ కలెక్టర్ టి. నిషాంతి పిలుపునిచ్చారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం అమలాపురం గడియార స్తంభం సెంటర్లో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావుతో కలిసి పలు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షించకపోతే జరిగే పరిణామాలను తెలియచేయడానికి భూ గ్రహం విశిష్టతను ప్రపంచానికి చాటి చెప్పడానికి ప్రతి ఏటా ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారన్నారు. ప్లాస్టిక్ వినియోగం ప్రకృతికి ఎన్నో అనర్థాలను తెచ్చిపెడుతుందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని ప్లాస్టిక్, కాలుష్యాన్ని అంతం చేయడమే లక్ష్యంగా 2025 సంవత్సర ఇతివృత్తం తీసుకున్నారన్నారు. అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని పాఠశాలలు, వసతి గృహాలు, కాలువలు, డ్రైన్ల గట్లపైన, రహదారులకిరువైపులా 4.25 లక్షల మొక్కలను నాటాలని లక్ష్యంగా నిర్దేశించారన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటి సంరక్షణ బాధ్యతను స్వీకరించినపుడే కోనసీమ జిల్లా హరిత శోభిత జిల్లాగా రూపాంతరం చెందుతుందన్నారు. మన భవిష్యత్తు మన చేతుల్లోనే ఉందని ప్రతి ఒక్కరూ పర్యావరణ సమతుల్యత పట్ల సామాజిక బాధ్యతతో వ్యవహరించాలన్నారు. మన చుట్టూ ఆవరించి ఉన్న ప్రకృతిని నిర్లక్ష్యం చేయరాదని, మానవ మనుగడకు రక్షణకవచం లాంటి ప్రకృతిని విధ్వంసం చేయడం మనల్ని మనం ప్రమాదంలో పడేసుకోవడమేనని హెచ్చరించారు.ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు మాట్లాడుతూ ప్రకృతిని మనం కాపాడితే ప్రకృతి మనల్ని కాపాడు తుందన్నారు. అవాంఛనీయమైన వాతావరణ మార్పులను అరికట్టి, కాలుష్యాన్ని కొంతవరకైనా నిరోధించగలిగితేనే భూమిపై జీవరాశుల అస్థిత్వం కొనసాగుతుందన్నారు. సింగిల్ యూసేజ్ ప్లాస్టిక్ పై ప్రభుత్వం ఇప్పటికే నిషేధం విధించిందన్నారు. కాలుష్య నియంత్రణకు కాలుష్య నియంత్రణ మండళ్లతో పాటు ఇతర ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలు, పరిశ్రమలు, సమాజంలోని ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఆలోచన చేయాలన్నారు. ప్లాస్టిక్ కు బదులు సంప్రదాయ గుడ్డ సంచులు, జనపనార బ్యాగులు, విస్తళ్లు, పేపర్ గ్లాసులు తదితర వస్తువులను వాడాలన్నారు. అనంతరం జ్యూట్ బ్యాగులను పంపిణీ చేసి పర్యావరణ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ రెడ్డి సత్య నాగేంద్ర మణి, అముడా ఛైర్మన్ అల్లాడ స్వామి నాయుడు, ఆర్డీవో కె.మాధవి, ఎంపీడీవో బాబ్జి రాజు, తాహసిల్దార్ అశోక్, మున్సిపల్ అధికారిణి రాణి, మెట్ల రమణబాబు, చంద్రమౌళి, స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.











# విలసవిల్లిలో పవర్ టిల్లర్ అందజేత

## లబ్ధిదారులకు అంజేసిన గౌరవ ఎమ్మెల్యే ఆనందరావు



**అమలాపురం, జూన్ 05 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

విలసవిల్లిలో పవర్ టిల్లర్లను ఆయా లబ్ధిదారులకు గురువారం ఎమ్మెల్యే ఆనందరావు అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు , ఆముడా చైర్మన్ అల్లాడ స్వామినాయుడు , నల్లా స్వామి , గొల్లకోటి చిన్న , దున్నాల దుర్గా , నాగిరెడ్డి సత్తిబాబు మరియు తదితరులు పాల్గొన్నారు

# అంబాజీపేట పద్మాజీ గ్రాండ్ హోటల్ ప్రారంభం

## పాల్గొన్న గౌరవ ఎమ్మెల్యే శ్రీ అయితాబత్తుల ఆనందరావు



**అమలాపురం, జూన్ 05 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

అంబాజీపేట పద్మాజీ గ్రాడ్ హోటల్‌ను అమలాపురం ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు , ఆముడా చైర్మన్ అల్లాడ స్వామినాయుడు,రాష్ట్ర టిడిపి వాణిజ్య విభాగం కర్రి రామస్వామి మండేలా బాబితదితరులు పాల్గొన్నారు

# కామేశ మహర్షి అస్తమయం



**అమలాపురం, జూన్ 05 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

అమలాపురం కామాక్షి పీఠం పీఠాధిపతి కామేశ మహర్షి అస్తమించారు. గురువారం తెల్లవారుజామున 3.30 గంటలకు స్వామీజీ తుదిశ్వాస విడిచారు. 6 నెలలుగా అనారోగ్యంతో ఉన్న కామేశ మహర్షి కన్నుమూశారు. కామాక్షి పీఠాధిపతి పూర్తి పేరు ఎర్రంరాజు బెహరా. పీఠం స్థాపించిన తరువాత కామేశ మహర్షిగా మారారు. వందలాది మంది అనాధ పిల్లలకు తన ప్రేమ మందిరంలో ఆశ్రయం కల్పించి వారి ఆలనా పాలన చూసిన మహనీయుడు కామేశ మహర్షి. కామేశ మహర్షి మృతి చెందడంపై పిసిసి మాజీ అధ్యక్షులు గిడుగు రుద్రరాజు సంతాపం తెలిపారు. ఆయనతో తనకున్న అనుబంధాన్ని వెల్లడించారు. తన స్వగృహం పక్కనే ఆయన పీఠం స్థాపించినప్పటి నుంచి తన వంతు సహకారం అందించానన్నారు. అనాధ పిల్లలను ఆదుకోవడంలో కామేశ మహర్షి నిత్యం పరితపించే వారని గిడుగు అన్నారు. కామేశ మహర్షి పీఠం ముందు అప్పుడే పుట్టిన అనాధ పిల్లలను కొంత మంది వదిలేసి వెళ్లే వారని, అటువంటి వారిని ఆయన ఎంతో ప్రేమతో అక్కున చేర్చుకుని ఉన్నత విద్యలు చెప్పించి ప్రయోజకులను చేసారన్నారు. అటువంటి మహోన్నత వ్యక్తి ఈ లోకం విడిచి వెళ్లడం చాలా బాధాకరమన్నారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని గిడుగు ప్రార్థించారు. బిజెపి జిల్లా శాఖ మాజీ అధ్యక్షులు యాళ్ల దొరబాబు, జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి మోకా వెంకట సుబ్బారావు, పీసీసీ ప్రధాన కార్యదర్శి కొత్తూరి శ్రీనివాస్ తదితరులు కామేశమహర్షి మృతికి సంతాపం వ్యక్తం చేశారు.

# ప్రశాంత వాతావరణంలో డీఎస్సీ పరీక్షలను నిర్వహించాలి











## - నేటి నుంచి జూన్ 30 వరకు డీఎస్సీ పరీక్షలు- జాయింట్ కలెక్టర్ నిషాంతి

**అమలాపురం, జూన్ 05 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

డీఎస్సీ పరీక్షలను ప్రశాంత వాతావరణంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిర్వహించాలని అంబేద్కర్ కోనసీమ జిల్లా జాయింట్ కలెక్టర్ టి. నిషాంతి అధికారులను ఆదేశించారు. అమలాపురం రూరల్ మండలం బట్లపాలెంలోని బీవీసీ ఇంజనీరింగ్ కళాశాల, చెయ్యేరు శ్రీనివాస ఇంజనీరింగ్ కళాశాలల్లో జరిగే పరీక్షలకు సంబంధించి ఏర్పాట్లను గురువారం ఎస్పీ బి.కృష్ణారావుతో కలిసి పరిశీలించారు. ఆయా కళాశాలల్లో సమావేశాలు నిర్వహించి అధికారులకు, కళాశాల యాజమాన్యాలకు తీసుకోవలసిన చర్యలపై పలు సూచనలు చేసారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జూన్ 6వ తేదీ నుంచి నుంచి 30వ తేదీ వరకు బట్లపాలెం బీవీసీ ఇంజనీరింగ్ కళాశాల, చెయ్యేరు శ్రీనివాస ఇంజనీరింగ్ కళాశాలల్లో ఆన్లైన్ పద్ధతిలో డీఎస్సీ పరీక్షలను నిర్వహించనున్నామన్నారు. ప్రభుత్వ, జిల్లా పరిషత్, మండల పరిషత్, మున్సిపల్ పాఠశాలలు, మున్సిపల్ కార్పొరేషన్ పాఠశాలలు, ట్రైబల్ వెల్ఫేర్ ఆశ్రమం స్కూళ్లలో స్కూల్ అసిస్టెంట్లు, సెకండరీ గ్రేడ్ టీచర్ పోస్టులకు , జువెనైల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ స్కూళ్లలో సెకండరీ గ్రేడ్ టీచర్లు, ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్లు, విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ పాఠశాలల్లో సెకండరీ గ్రేడ్ టీచర్లు, ట్రెయిన్డ్ గ్రాడ్యుయేట్ టీచర్లు, ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్లకు సంబంధించి మెగా డీఎస్సీ పరీక్షలు నిర్వహించనున్నామన్నారు .ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు రెండు సెషన్ల లో పరీక్షలు నిర్వహిస్తామన్నారు. శ్రీనివాస ఇంజనీరింగ్ కాలేజీలో ఒక్కో సెషన్ కి 160 మంది చొప్పున, బివిసి కళాశాలలో ఒక్కో సెషన్ కి 170 మంది చొప్పున పరీక్షలు రాసేలా ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు.పరీక్షలు ఆన్లైన్ పద్ధతిలో నిర్వహిస్తున్నందున కంప్యూటర్లు సాంకేతిక పరికరాలలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా పనిచేసేలా కళాశాల యాజమాన్యాలు చర్యలు చేపట్టాలన్నారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థుల సంఖ్య కన్నా పది శాతం కంప్యూటర్లను అదనంగా ఉంచుకోవాలన్నారు. పరీక్షలు జరిగే సమయాల్లో విద్యుత్ అంతరాయం లేకుండా విద్యుత్ శాఖ అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. అభ్యర్థులకు తాగునీరు అందించేలా, కళాశాల ప్రాంగణాలలో చక్కని పారిశుద్ధ్యం నిర్వహించేలా పంచాయితీ అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు పరీక్షా కేంద్రాల్లో అత్యవసర వైద్య సహాయం కోసం వైద్య సిబ్బందిని, అంబులెన్సులను అందుబాటులో ఉంచాలన్నారు. అభ్యర్థులు పరీక్షా కేంద్రానికి సమయానికి చేరుకునేలా ఆర్టీసీ అధికారులు ఆయా మార్గాల్లో తగినన్ని బస్సులు నడపాలన్నారు. పరీక్షా కేంద్రాల పరిసరాలలో 144 సెక్షన్ అమలయ్యేలా రెవెన్యూ అధికారుల , జిరాక్స్ షాపులు మూసి ఉంచేలా పోలీస్ అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. పరీక్షలను సిసి టీవీ పర్యవేక్షణలో నిర్వహించాలన్నారు. అమలాపురంలోని ఆర్టీసీ బస్టాండ్ నుంచి పరీక్షా కేంద్రానికి మార్గాన్ని చూపిస్తూ సైన్ బోర్డులను అమలాపురం ఆర్డీవో ఏర్పాటు చేయాలన్నారు. సంబంధిత కళాశాలల్లో కళాశాల యాజమాన్యాలు సైన్ బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు. పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులకు ప్రత్యేకంగా టాయిలెట్లు, వాష్ రూమ్లు ఏర్పాటు చేసేలా యాజమాన్యం చర్య తీసుకోవాలన్నారు.పరీక్షా కేంద్రానికి అభ్యర్థులు కనీసం ఒక గంట ముందు చేరుకోవాలని సూచించారు. అమలాపురం కలెక్టరేట్లో ఉదయం 7.30 నుంచి సాయంత్రం 8 గంటల వరకు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఆధ్వర్యంలో కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలన్నారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థుల సమస్యలను పరిష్కరించడానికి అమలాపురం జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలోని డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ కార్యాలయంలో గ్రీవెన్స్ సెల్(ఫోన్ నెంబర్ :9866387500) ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జిల్లాలో పరీక్షలకు హాజరవుతున్న అభ్యర్థులందరికీ జిల్లా యంత్రాంగం తరపున జాయింట్ కలెక్టర్ ఆల్ ది బెస్ట్ చెప్పారు. జిల్లా ఎస్పీ బి కృష్ణ రావు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి మెగా డీఎస్సీ దస్త్రంపై తొలి సంతకం చేసిన నేపథ్యంలో డీఎస్సీ పరీక్షలను పటిష్టంగా నిర్వహించేలా చర్యలు చేపట్టాలన్నారు. పరీక్షలు నిర్వహిస్తున్న రోజుల్లో పరీక్షా కేంద్రాల్లో సబ్ ఇన్స్పెక్టర్ లు ఉండి ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పర్యవేక్షిస్తారన్నారు. అమలాపురం పట్టణంలో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకుంటామన్నారు. అభ్యర్థులను పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించేటప్పుడు గుర్తింపు కార్డులను పూర్తిగా తనిఖీ చేయాలన్నారు. రవాణా శాఖ అధికారులు ఆటో యూనియన్లతో మాట్లాడి పరీక్షా కేంద్రాలకు అభ్యర్థులు సరైన సమయానికి చేరుకునేలా ఆయా మార్గాలలో ఆటోలు నడిచేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఏ.బి.ఆర్.వి.పి.ప్రసాద్, అమలాపురం ఆర్డీవో కే మాధవి, డిఇఓ షేక్ సలీం భాషా, సమగ్ర శిక్ష స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ మమ్మీ, డిఎంహెచ్ఓ దుర్గారావు దొర, డిపిఓ శాంత లక్ష్మి, బీవీసీ ఇంజనీరింగ్ కళాశాల చైర్ పర్సన్ బి కృష్ణ సతీష్, ప్రిన్సిపల్ టీవీజె రామారావు, ఎగ్జామినేషన్ చీఫ్ సూపరిండెండెంట్ అడబాల కుమార్, శ్రీనివాస ఇంజనీరింగ్ కాలేజ్ కరస్పాండెంట్ డివిఎస్ఎస్ వర్మ, ప్రిన్సిపాల్ రత్నంరాజు, ఎగ్జామినేషన్ చీఫ్ సూపరింటెండెంట్ ఎం.కృష్ణంరాజు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## వాకర్స్ యోగా అండ్ లాఫింగ్ క్లబ్ చే వృద్ధాప్య పింఛన్లు పంపిణీ



**రాజమండ్రి, జూన్ 5 (తెలుగురాష్ట్రం ప్రతినిధి):** వాకర్స్ యోగా అండ్ లాఫింగ్ క్లబ్ స్వచ్ఛంద సేవాసంస్థ ఆధ్వర్యంలో స్థానిక ఎస్.కె.వి.టి.డిగ్రీ కళాశాల ఆనందా గార్డెన్స్ లో క్లబ్ అధ్యక్షుడు శనపతి సత్తిబాబు అధ్యర్యంలో వృద్ధులకు వృద్ధాప్య పింఛన్లు పంపిణీ కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిధులుగా విచ్చేసిన ద్వారకా తిరుమల దేవస్థానం బోర్డు మాజీ సభ్యురాలు కె.విజయ రాజ్యలక్ష్మి, సామాజిక వేత్త నల్లబంతు రాజ్యలక్ష్మి, రిటైర్డ్ టీచర్ రామదేవు హేమవల్లి, రూపశ్రీ శివలక్ష్మి దేవీప్రియ ఇండస్ట్రీస్ అధినేత ఎస్.దుర్గా ప్రసాద్, సామాజిక వేత్త కంటిపూడి శ్రీనివాస్ చౌదరిలను క్లబ్ కార్యదర్శి గుబ్బల గంగాభవాని వేదిక మీదకు ఆహ్వానించారు. ముఖ్య అతిధులు పర్యావరణ దినోత్సవం సందర్భంగా మొక్కలు నాటారు. అనంతరం ముఖ్య అతిధులు మాట్లాడుతూ గత పద్నాలుగు సంవత్సరాల నుంచి నిర్విరామంగా సేవలు అందించడం గర్వించదగ్గ విషయంగా అభివర్ణించారు. క్లబ్ అభివృద్ధికి తమవంతు ఆర్థిక సహాయ సహకారాలు అందచేశారు. క్లబ్ అభివృద్ధికి కె.విజయ రాజ్యలక్ష్మి రూ.5,000, ఎన్.రాజ్యలక్ష్మి రూ.10,000, ఆర్.హేమవల్లి రూ.10,000 అందించారు. క్లబ్ విద్యానిధికి మల్లికి వీర్రెడ్డి , రూ.6,000, పడాల కొండారెడ్డి రూ.6,000,ఆదర్శ కిట్టీపార్టీ వారు. రూ.5.000 (ఎస్.ఎన్.కె.పెరల్ ప్లాజా, వి.ఎల్.పురం), భేరి రత్నాంబ రూ.10,000, రాళ్ళబండి సత్యవాణి రూ.10,000, ఎ.వి.రమణి రూ.10,000 అందించారు. ముఖ్య అతిధుల చేతుల మీదుగా ఒక్కో వృద్ధునికి రూ.500 చొప్పున మొత్తం 80 మందికి రూ.40,000 అందించారు. వృద్ధులందరికీ అల్పాహారాన్ని పామర్తి గోపాలరావు కుమారుడు పామర్తి ఫణికిరణ్ అందించారు. జూలై 5 వ తేదీన ప్రతిభకలిగిన పేద విద్యార్థినీ, విద్యార్థులకు స్కాలర్ షిప్ లు అందచేస్తామని కార్యదర్శి గుబ్బల గంగాభవాని తెలిపారు. ఈ కార్యక్రమంలో గీసాల బాపూజీ, అనసూరి శ్రీనివాస్, రామానాయుడు, కాశీ విశ్వనాథం, రొక్కం అప్పారావు, భేరి రత్నాంబ, లంకే శ్రీదేవి, మోగల్తూరు దుర్గ, సూరపురెడ్డి తాతారావు, తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం అంతా క్లబ్ వ్యవస్థాపకులు పామర్తి గోపాలరావు ఆధ్వర్యంలో జరిగింది.

## పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

### -చింతలపూడి జూనియర్ సివిల్ జడ్జి మధుబాబు



**చింతలపూడి, జూన్ 5(తెలుగు రాష్ట్రం విలేఖరి):** పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని మండల లీగల్ సర్వీస్ కమిటీ చైర్మన్, జూనియర్ సివిల్ జడ్జ్ సిహెచ్. మధు బాబు అన్నారు. అంతర్జాతీయ పర్యావరణ దినోత్సవం సందర్భంగా చింతలపూడి కోర్టు ఆవరణలో జూనియర్ సివిల్ జడ్జి సిహెచ్ మధు బాబు మొక్కలు నాటారు. పర్యావరణ కాలుష్యం జరగకుండా ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలని అన్నారు. మన ఇంటిలోని వ్యర్థాలను పొడి తడిగా విభజించి పునరుత్పత్తి చేయడం ద్వారా పెరట్లో మొక్కలకు ఎరువుగా ఉపయోగపడుతుందన్నారు. ప్రతి ఒక్కరూ చెట్లను నాటడం ద్వారా పర్యావరణం కలుషితం కాకుండా కాపాడుకోవచ్చు అన్నారు.ఈ కార్యక్రమంలో చింతలపూడి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కే. మాణిక్యాలరావు, కోర్టు సూపర్డెంట్ పి జి నాయుడు, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది, పి ఎల్ వి, అక్బర ఆలీ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పర్యావరణాన్ని కాపాడుకోవడానికి మొక్కలు నాటాలి

### -సూపరింటెండెంట్ డా. కె.మహేష్ బాబు

**రంపచోదవరం, జూన్5 (తెలుగురాష్ట్రం విలేకరి)** నియోజక వర్గ పరిధిలో ప్రతి ఒక్కరూ తప్పకుండా మొక్కలు నాటాలని కూనవరం సూపరింటెండెంట్ డా. కే మహేష్ బాబు తెలిపారు కూనవరం మండలం కోతుల గుట్ట



కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నందు ప్రపంచ పర్యావరణ దినోత్సవం వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా గురువారం నాడు కూనవరం సీ హెచ్ సీ సూపరింటెండెంట్ డాక్టర్ మహేష్ బాబు ఆధ్వర్యంలో మొక్కలు నాటడం జరిగింది. ఈ సందర్భంగా అయన ప్రతి ఒక్కరు తప్పకుండా నాటాలని అప్పుడే పర్యావరణాన్ని కాపాడే వారమవుతామని తెలిపారు పర్యావరణంతో అనేక లాభాలు ఉన్నాయని తెలిపారు. మొక్కలు నాటడం ద్వారా పర్యావరణ పచ్చగా ఉండటమే కాకుండా వర్షాలు కురుస్తాయని అలాగే భూమి మీద నివసించే ప్రతి జీవికి మొక్కల ద్వారా ఆక్సిజన్ అందుతుందని ఆయన తెలిపారు. కనుక ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డా. సీ. తేజ ఫార్మసిస్ట్ తుష్టి జోగారావు జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాసరెడ్డి ఎన్ఆర్ సీ కౌన్సిలర్ కె రమేష్, తులసి, తేజ, తెల్లం ప్రసాద్, కూర జోగయ్య ల్యాబ్, టెక్నీషియన్ నగేష్, మరియమ్మ వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ పర్యావరణ దినోత్సవ వేడుక



**టీ.నర్సాపురం, జూన్ 5 (తెలుగు రాష్ట్రం విలేఖరి):** మండలంలోని పలు గ్రామాలలో తెలుగుదేశంపార్టీ రాష్ట్ర కార్యదర్శి శీలం వెంకటేశ్వరావు, సొసైటీ సెక్రటరీ సత్యనారాయణ, గండబోయిన శ్రీను, కొనకళ్ల కృష్ణారావు, వెలగపాడు గ్రామ సర్పంచ్ జలపాల్ గుండా కాశం, అటవీ శాఖ అధికారులు, టీడీపీ కార్యకర్తలు కలిసి మొక్కలు నాటారు. మాజీ ఎంపీపీ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటటం వలన పర్యావరణాన్ని రక్షించుకోవడం పొల్యూషన్ నుంచి మనుషుల ఆరోగ్యాన్ని కాపాడుకునే వాళ్ళం అవుతాం అని చెప్పారు. ప్రతి ఒక్కరం మొక్కలను నాటుదాం, పుడమి తల్లిని కాపాడుకొందాం, ఆకు పచ్చ రాష్ట్రంగా నిర్మించుకొందాం అని రాష్ట్ర కార్యదర్శి శీలం వెంకటేశ్వరావు పిలుపునిచ్చారు.

## మిగులు భూములను పేదలకు పంపిణీ చెయ్యాలి



**టీ.నర్సాపురం, జూన్ 5 (తెలుగు రాష్ట్రం విలేఖరి):** ఎర్ర కాలవ మిగులు భూములలో పేదలతో సాగు చేయించి పంట వేసేందుకు దుక్కు దున్నించి నారు పోయడానికి సన్నద్ధం అవ్వాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏ. రవి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 3500 ఎకరాల వరకు భూమి ఉందని అందరు భూమిని పేదలకు పంచాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఎర్ర కాలవలో ఉన్న భూములలో అరకు దున్నించి సాగుచేపట్టారు. విత్తనాలు జల్లి సకాలంలో అందరూ నారు వచ్చి ఫలితాలు పొందాలని అన్నారు. ఈ సందర్భంగా కార్యదర్శి పిల్లి రామకృష్ణ మాట్లాడుతూ ఐక్యంగా ఉండి పొలాన్ని సాధించుకోవాలని వ్యవసాయ కార్మిక సంఘం పేదల తరుపున పనిచేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు జీవరత్నం, నాయకులు వెంకట్రావు, సుధారాణి, కుమారి, మురళి పాల్గొన్నారు.

## సుజయ్ కృష్ణ రంగారావును కలిసిన టీడీపీ దళిత నాయకులు



**పి. గన్నవరం, జూన్ 5 (తెలుగు రాష్ట్రం విలేఖరి):** రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు, రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మెన్ రావు వెంకట సుజయ్ కృష్ణ రంగారావును విజయవాడ యస్సీ కమీషన్ కార్యాలయంలో పి. గన్నవరం నియోజకవర్గానికి చెందిన రాష్ట్ర తెలుగుదేశం పార్టీ హెచ్ఆర్డీ సభ్యుడు, దళిత రత్న నేదునూరి వీర్రాజు, జిల్లా యస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి చుట్టుగుళ్ళ కిషోర్, కె.పెదపూడి యంపిటిసి సభ్యులు మంద ఉషాబార్గవీ రాజేష్, తెలుగు యువత నాయకుడు నేదునూరి రాజ్ కుమార్ తదితరులు మర్యాద పూర్వకంగా కలిశారు.

## ప్రకృతి పరిరక్షణకు పాటుపడండి - ఎమ్మెల్యే గిడ్డి



**పి గన్నవరం, జూన్ 5(తెలుగు రాష్ట్రం విలేఖరి):** అంతర్జాతీయ పర్యావరణ దినోత్సవం మరియు వన మహోత్సవం సందర్భంగా పి గన్నవరం మండలం పోతవరం గ్రామంలోని మొగలిదొంక్క వద్ద ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి శాసనసభ్యులు గిడ్డి సత్యనారాయణ పాల్గొని మొక్కలు నాటారు. ప్రకృతి పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ అభినందనలు తెలియజేశారు. ప్రకృతి సంరక్షణలో ఆయన మార్గదర్శనం ఎంతో కీలకమైందని పర్యావరణ పరిరక్షణకు ఆయన నాయకత్వంలో మరింత ముందడుగు పడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.కార్యక్రమంలో పాల్గొన్న ఉపాధి హామీ శ్రామికుల శ్రమకు గుర్తింపుగా ఎమ్మెల్యే స్వయంగా మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు. వేసవిలో శ్రమిస్తున్న కార్మికుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని తగిన శీతలాహారం అందించడంలో భాగంగా ఈ చర్య తీసుకున్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, ప్రజా ప్రతినిధులు, ఉపాధి హామీ శ్రామికులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పర్యావరణం కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు పెంచాలి




**జగ్గయ్యపేట, జూన్ 5 (తెలుగురాష్ట్రం విలేకరి):** ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా జగ్గయ్యపేట మున్సిపాలిటీ ఆధ్వర్యంలో మున్సిపల్ చిల్డ్రన్ పార్క్‌లో ఏర్పాటు చేసిన వనమహోత్సవం%-%2025 కార్యక్రమంలో జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రకృతిని రక్షించడం మన అందరి బాధ్యత అని అన్నారు. వృక్షాలు మన జీవితానికి ఎంత అవసరమో వివరించడంతో పాటు, భవిష్యత్ తరాల కోసం పచ్చదనం పెంచాల్సిన అవసరాన్ని ప్రజలకు గుర్తుచేశారు. అలాగే ప్లాస్టిక్ నిషేధం పై అవగాహన కల్పిస్తూ, సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌కి విముక్తి చెబుదాం అనే సందేశాన్ని అందించారు. ప్రజలందరూ సహకరిస్తేనే ప్రకృతి పరిరక్షణ సాధ్యమవుతుందని, జగ్గయ్యపేటను ఒక పచ్చని పట్టణంగా తీర్చిదిద్దుదామని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ రంగపురం రఘువేంద్ర, వార్డు కౌన్సిలర్లు కన్నెబోయిన రామలక్ష్మి, నకిరకంటి వెంకట్, గొట్టే నాగరాజు, పేరం సైదేశ్వర రావు, కాటగాని నరసింహారావు, పూసల పుల్లారావు, గోగుల సీతారాములు, మున్సిపల్ సిబ్బంది, పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు.

## వన సంరక్షణ మనందరి భాధ్యత

### -ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి




**గంగవరం, జూన్ 5( తెలుగు రాష్ట్రం విలేకరి):** ఏజెన్సీలో ప్రతి పౌరుదు పర్యావరణం కాపాడుకునే విధంగా మొక్కలు నాటాలని రంపచోడవరం శాసన సభ్యురాలు మిరియాల శిరీష దేవి పేర్కొన్నారు. గురువారం గంగవరం గ్రామంలోని జడ్పీ హైస్కూల్ ప్రాంగణంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం, నవ్యాంధ్ర ప్రదేశ్ మొక్కలు నాటే కార్యక్రమానికి ఎమ్మెల్యే శ్రీమతి మిరియాల శిరీష దేవి,ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి కట్టా సింహాచలం, డిఎఫ్ఓ రవీంద్ర ధామ,సబ్ డివిజనల్ పోలీస్ అధికారి సాయి ప్రశాంత్,సబ్ డిఎఫ్ఓ అనూష ముఖ్య అతిథులుగా హాజరై పర్యావరణ పరిరక్షణ కొరకు మొక్కలు నాటడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శిరీష దేవి మాట్లాడుతూ.మన నియోజకవర్గంలో మనమందరం కలిసి పర్యావరణ పరిరక్షణ కాపాడుకునే బాధ్యత మనందరిపై ఉందని ఆమె అన్నారు.ఏజెన్సీలో ప్రతి ఇంటిలోనూ వివిధ రకాలైన మొక్కలు నాటాలని ఆమె అన్నారు.ప్రభుత్వ భూములలో, వివిధ ప్రభుత్వ కార్యాలయాలలో, ప్రభుత్వ పాఠశాలలలో, చెరువుగట్లలో రోడ్లకు ఇరువైపులా వివిధ రకాలైన మొక్కలు నాటాలని ఆమె అన్నారు.ఏజెన్సీలో పర్యావరణ పరిరక్షణ కాపాడుకుంటే మనందరం మంచి ఆరోగ్యకరంగా ఉంటామని ఆమె అన్నారు. ప్రాజెక్టు అధికారి మాట్లాడుతూ ఫారెస్ట్ డిపార్ట్మెంట్ ద్వారా నవ్యాంధ్రప్రదేశ్గా తీర్చిదిద్దే విధంగా ప్రతి వ్యక్తి ఒక్కొక్క మొక్క నాటి పర్యావరణ పరిరక్షణను కాపాడాలని ఆయన అన్నారు. పర్యావరణ పరిరక్షణ కొరకు ప్రతి వ్యక్తి అవగాహన కలిగి ఉండాలని ఆయన అన్నారు. డిఎఫ్ఓ రవీంద్ర ధామ మాట్లాడుతూ రంపచోడవరం డివిజన్ పరిధిలో రంపచోడవరం, అడ్డతీగల, మారేడుమిల్లి, పోక్స్ పేట, గోకవరం, రాజవొమ్మంగి ఫారెస్ట్ రేంజ్ పరిధిలో బొగడ, రేలా, సంతోడియా, నాగమల్లి, పెద్దంబు, వేప మొక్కలు ఒక్కొక్క రేంజి పరిధికి ఎనిమిది వేల మొక్కలు చొప్పున పర్యావరణ పరిరక్షణ కాపాడే విధంగా టార్గెట్ ఇవ్వడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి హాజరైన ముఖ్య అతిథులు వివిధ రకాలైన మొక్కలు నాటడం జరిగింది.అనంతరం పర్యావరణ పరిరక్షణ కొరకు శాసనసభ్యురాలు మిరియాల శిరీష దేవి అందరితో ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి పల్లాల కృష్ణారెడ్డి, ఫారెస్ట్ రేంజ్ అధికారి జె.వి. సుబ్బారెడ్డి,జిసిసి డివిజనల్ మేనేజర్ జి. పార్వతీశ్వరరావు, మాజీ ఎంపీపీ తీగల ప్రభ, స్థానిక నాయకులు పాము అర్జునుడు, ఫారెస్ట్ సెక్షన్ అధికారులు అప్పారావు, నూకరాజు దొర తదితరులు పాల్గొన్నారు.

## పామాయిల్ కు గిట్టుబాటు ధర కల్పించాలి

### -పామాయిల్ గ్రోయర్ మండల ఇన్చార్జి చాట్రాతి ప్రసాద్



**జీలుగుమిల్లి, జూన్5(తెలుగు రాష్ట్రం విలేకరి):** పామాయిల్ కు గిట్టుబాటు ధర కల్పించాలని పామాయిల్ గ్రోయర్ మండల ఇన్చార్జి చాట్రాతి ప్రసాద్ డిమాండ్ చేశారు. గురువారం జీలుగుమిల్లిలో పామాయిల్ రైతుల అత్యవసర సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి ప్రసాద్ మాట్లాడుతూ పామాయిల్ టన్ను ధర రూ. 20.00 వేలు గిట్టుబాటు ధర ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఓ ఈ ఆర్ ను యావరేజ్ గా లెక్కించి రైతులకు నేరుగా డబ్బులు చెల్లించాలన్నారు. ఒకరోజు పేమెంట్ విధానం కాకుండా ఏడు రోజులు లోపల డబ్బులు రైతులకు జమా చేసే విధానాన్ని అమలు చేయాలన్నారు. ఎక్కడలేని విధంగా రైతుకు అత్యవసరమైతే టన్నుకు వంద రూపాయలు తగ్గించుకొని డబ్బులు అదే రోజున వేస్తున్నారని, లేదంటే 16 రోజులు పైనే రైతులకు డబ్బులు జమ చేస్తున్నారని ఆయన అన్నారు. ఇది అనాలోచిత నిర్ణయం అన్నారు. మా పంట, మా డబ్బుతో వ్యాపారం చేస్తూ మా పొట్ట కొడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే దిగుమతి సుంకం తో రైతులు నట్టేట మునిగే పరిస్థితి నెలకొందని, గిట్టుబాటు ధర లేకపోతే చేతికొచ్చిన చేలు తీసివేసే పరిస్థితి నెలకొందని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వాణిజ్య పంటలపైన మొగ్గు చూపుతూ, విదేశీ మాదకద్రవ్యం పైన ఆశలు చూపుతూ, ఆయిల్ దిగుమతి పైన సుంకాలు తగ్గించి రైతులను కోలుకోని లేని విధంగా దెబ్బ కొడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఓ ఈ ఆర్ 19 నుండి 22 వరకు వచ్చిన రైతులకు అదే రేటు ఇస్తున్నారని ఆయన అన్నారు. పామాయిల్ రైతులకు భీమా సౌకర్యం కల్పించాలన్నారు. ఈ సమావేశంలో రైతులు చాట్రాతి భవాని శేఖర్ ,కే ఎల్ ఎన్ ప్రసాద్, పేరం జగదీష్, ఉప్పల శంకర్రావు, ఉప్పల సత్యనారాయణ రైతులు పాల్గొన్నారు.

https://epaper.teluguraastram.com
తెలుగురాష్ట్రం దినపత్రిక

## కృష్ణా డిసిసిబి చైర్మన్ గా నెట్టెం రఘురామ్



**జగ్గయ్యపేట, జూన్ 5 (తెలుగురాష్ట్రం విలేకరి):** విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో మాజీ మంత్రి, ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నెట్టెం రఘురామ్ కృష్ణ జిల్లా సహకార బ్యాంకు చైర్మన్ గా గురువారం ప్రమాణస్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య, తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు పాల్గొని శు భాకాంక్షలు తెలిపారు. భారత్ సోల్జర్స్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు శ్రీ రామ్ సింగ్, నలజాల రామకృష్ణ, రఘురామ్ అభిమానులు శుభాకాంక్షలు తెలిపారు.

## బీసీ నాయకులు దొమ్మేటి నూతన వ్యాపారాన్ని ప్రారంభించిన టీడీపీ నాయకులు మరుకుర్తి



**రాజమహేంద్రవరం, జూన్ 5(తెలుగురాష్ట్రం ప్రతినిధి):** బీసీ నాయకులు దొమ్మేటి సోమశంకర్ ఏర్పాటు చేసుకున్న సాయిశంకర్ టీ పాయింట్ ను టీడీపీ 50వార్డ్ ఇంచార్జి మరుకుర్తి రవి యాదవ్, మూడవ పట్టణ పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ అప్పారావు ముఖ్య అతిధులుగా హాజరయి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గార్డ్స్ ఫర్ ఆర్టీఐ జాతీయ అధ్యక్షులు వరదా నాగేశ్వరరావు, గార్డ్స్ ఫర్ ఆర్టీఐ జాతీయ మహిళా అధ్యక్షురాలు ఆకుల విజయభారతి, మోటార్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ముచ్చకర్ల సత్యనారాయణ,వెన్నా సత్యనారాయణ, నార్గాని వసంత్ కుమార్, విన్నకోట మోహన్ జీ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధి మరుకుర్తి రవియాదవ్ మాట్లాడుతూ స్థానిక మూడవ పట్టణ పోలీస్ స్టేషన్ ఎదురుగా బీసీ నాయకులు దొమ్మేటి సోమశంకర్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన నూతన వ్యాపారం సాయిశంకర్ టీ పాయింట్ ను ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. నాణ్యమైన, రుచి తో ఉన్న టీ ని ప్రజలకు అందించాలని, ఈ వ్యాపారం దినదినాభివృద్ధి చెందాలని ఆకాక్షించారు.

## గోదావరి నది తీరాన యోగాంధ్ర



**పోలవరం, జూన్ 5 (తెలుగు రాష్ట్రం విలేకరి):** పోలవరం మండలం పట్టిసీమ గ్రామంలో నిర్వహించిన యోగా కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వి పాల్గొన్నారు. సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో పర్యటగా ప్రాధాన్యత కలిగిన నాలుగు ప్రాంతాలను గుర్తించామని వాటిలో ఒకటైన ప్రత్యేక గుర్తింపు పొందిన పట్టి సీమ ఆలయ ప్రాంగణంలో యోగా కార్యక్రమం నిర్వహించడం ఆనందదాయకమన్నారు. మొక్కలు నాటే కార్యక్రమంతో పాటు ప్లాస్టిక్ నిషేధించడం ప్రజలంతా చైతన్యంతో ముందుకు రావాలని సూచించారు. ప్రతి ఇంట్లో ప్లాస్టిక్ నిషేదించాలన్నారు. అప్పుడే ప్లాస్టిక్ నిర్మూలన సాధ్యమవుతుంది అన్నారు. పట్టిసీమ గోదావరి నది తీరాన అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని పర్యాటకశాఖ ఆధ్వర్యంలో గురువారం 'యోగాంధ్ర' ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా ఉదయం 7 నుంచి 8 గంటల వరకు యోగా అవగాహన కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి పాల్గొని అనంతరం మొక్కలు నాటారు. ఎస్పీ ప్రశాంత్ శివ కిషోర్, జాయింట్ కలెక్టర్ ధాత్రిరెడ్డి, ఏపీ ట్రైకర్ ఛైర్మన్ బోరగం శ్రీనివాస్, ఎమ్మెల్యే చిర్రి బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటండి పర్యావణాన్ని కాపాడండి

### -చింతలపూడి ఎమ్మెల్యే రోషన్



**చింతలపూడి, జూన్ 5(తెలుగు రాష్ట్రం విలేఖరి):** ప్లాస్టిక్ వాడకాన్ని నియత్రిద్దాం- కాలుష్యాన్ని అరికడదాం అని శాసన సభ్యులు సొంగా రోషన్ కుమార్ పిలుపునిచ్చారు. గురువారం చింతలపూడి ప్రభుత్వం జూనియర్ కాలేజీ గ్రౌండ్స్ లో వనం -మనం కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన వనమహోత్సవం కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో నగర పంచాయతీ కమిషనర్ రాంబాబు, పట్టణ కూటమి నాయకులు తాటి అప్పారావు, కొత్తపూడి శేషగిరిరావు, చీదరాల మధుబాబు, బోడ అనీష్ కుమార్, నత్త రవికుమార్, డాక్టర్ సొంగ ఏసు పాదం, కంభం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పర్యావరణ పరిరక్షణ దినోత్సవం

### -సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగం లో "పి-5 ను అనుసరిద్దాం-జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి



**రాజమహేంద్రవరం, జూన్ 5 (తెలుగురాష్ట్రం ప్రతినిధి):** జిల్లా వ్యాప్తంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా 4 లక్షల మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టడం జరుగుతోందని, నాటిన మొక్కలను పరిరక్షించే బాధ్యత వహించాలని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి పిలుపు ఇచ్చారు. స్థానిక ఆర్ట్స్ కళాశాల ఆవరణలో గురువారం ఉదయం "ప్రపంచ పర్యావరణ దినోత్సవం" అటవీ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించగా జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి ముఖ్య అతిథిగా హాజరు కాగా చీఫ్ కన్సర్వేటివ్ ఫారెస్ట్ మూర్తి తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ, వాతావరణంలో రెండు డిగ్రీలు ఉష్ణోగ్రతలు పెరిగితే మానవాళి జీవనం అస్తవ్యస్తం అవుతుందని, పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరం బాధ్యత వహించాలని , నాటిన ప్రతి మొక్క పెరిగేలా సంరక్షణ బాధ్యత తీసుకోవాలని కోరారు. ఆకుపచ్చ భూమి .. భూమిని కాపాడుతుంది అనే సామాజిక స్పృహ కలిగి ఉండాలన్నారు. మనం నేడు నాటే మొక్క 20 ఏళ్ల తర్వాత భవిష్యత్తు తరాలకు ఉపయోగం లోనికి వచ్చే సమయంలో మహా వృక్షంగా మారుతుందని పేర్కొన్నారు. మొక్కలు నాటే కార్యక్రమం ను ఒక ఉత్తేజభరిత మైన కార్యక్రమం చేపట్టడం జరుగుతోందన్నారు. అందులో భాగంగానే ప్రతి సారి ప్రపంచంలో పర్యావరణ దినోత్సవ కార్యక్రమం ఆర్ట్ కళాశాలలో ఏర్పాటు చేసి, విద్యార్థుల్లో పెద్ద ఎత్తున చైతన్యం కలిగించే దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతున్నట్లు జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి పేర్కొన్నారు. ప్లాస్టిక్ వినియోగం మంచిది కాదు అన్న విషయం తెలిసినరోజున ఎవరికి వారు ప్లాస్టిక్ వినియోగం తగ్గించుకోవడం సాధ్యం అవుతుందని తెలిపారు. అదే క్రమంలో వాటికి ప్రత్యామ్నాయ మార్గాలు దిశగా అడుగులు వేయడం సాధ్యం అవుతుందన్నారు. జీవన విధానానికి అనుకూలమైన మొక్కలు నాటడం, వాటిని పరిరక్షణ కోసం నిజమైన స్ఫూర్తి తో కూడిన కార్యకలాపాలలో భాగస్వామ్యం కావాలని కోరారు. పర్యావరణ పరిరక్షణలో పి.5 విధానం అమలు చేయడం లో ప్రతీ ఒక్కరి భాగస్వామ్యం సామాజిక బాధ్యత కలిగి ఉండాలన్నారు. రెస్పాన్స్ , రెడ్యూస్, రీయూజ్, రీసైకిల్, రెఫ్యూజ్, ప్రతిస్పందన, తగ్గించు, పునర్వినియోగం, రీసైకిల్, తిరస్కరించు, తగ్గించు, తిరిగి ఉపయోగించు, పునర్వినియోగించు విధానం ద్వారా ఎంతో మేలు చేకూరుతుందని పేర్కొన్నారు.శాసన సభ్యులు ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ, మొక్కలు నాటడంతోనే మన బాధ్యత తీరిపోయిందని అనుకోకుండా వాటి సంరక్షణ కూడా మనం చూసుకోవాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి రాష్ట్ర వ్యాప్తంగా కోటి మొక్కలు నాటాలని కూటమి ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందన్నారు. మానవుడు తన స్వార్ధ ప్రయోజనాల కోసం ప్రకృతి వనరులను విచక్షణారహితంగా వాడుకోవడం వల్ల పర్యావరణానికి తీవ్ర నష్టం జరుగుతోందన్నారు. మనం చేసే పనులే మన ఆరోగ్యాన్ని కాపాడుతున్నారు. పర్యావరణ పరిరక్షణ ద్వారా కాలుష్యం తగ్గింపు, సుస్థిర జీవనంపై ప్రజలలో అవగాహన కల్పించడం ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. కాలుష్యం (గాలి, నీరు, భూమి), వాతావరణ మార్పులు (గ్లోబల్ వార్మింగ్), అడవుల నరికివేత, నీటి కొరత వంటి అనేక సమస్యలు జీవరాశి మనుగడకు ముప్పుగా పరిణమిస్తున్నాయని పేర్కొన్నారు. నేడు ఈ కార్యక్రమాన్ని ఒక వేడుకగా కాకుండా బాధ్యత గా తీసుకోవాలన్నారు. మున్సిపల్ కమిషనర్ కేతన్ గార్గ్ మాట్లాడుతూ, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగం ద్వారా పర్యావరణానికి తీవ్రమైన నష్టం వాటిల్లుతుందని పేర్కొన్నారు. ఆ పరిస్థితిని అధిగమించడం కోసం ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా నగరంలో వివిధ ప్రాంతాల్లో, గోడౌన్ లలో తనిఖీలు నిర్వహించి 5 నుంచి 10 వేల మెట్రిక్ టన్నుల సింగిల్ యూజ్ ప్లాస్టిక్ సీజ్ చెయ్యడానికి ఐదు షి టీమ్స్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ బృందంలో మొత్తం అధికారి నుంచి సిబ్బంది వరకు అందరూ మహిళలు ఉండి తనిఖీలు నిర్వహించడం జరుగుతోందని పేర్కొన్నారు. పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కని నాటి సంరక్షణ చేస్తే భవిష్యత్తు తరాలకు ఉపయోగం ఉంటుందని స్పష్టం చేశారు. చీఫ్ కన్సర్వేటివ్ ఆఫ్ ఫారెస్ట్ మూర్తి మాట్లాడుతూ, ప్రపంచ వ్యాప్తంగా నానాటికి ప్లాస్టిక్ వినియోగం పెరిగిపోతూ వాతావరణంలో విపరీతమైన మార్పులు సంభవిస్తున్నాయని, మొక్కలు నాటడం వాటిని పరిరక్షణ చెయ్యడం ఒక్కటే మార్గం అన్నారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగం ఎక్కవ ఉండడం వల్ల మనకి తెలియ కుండానే మన శరీరం మైక్రో ప్లాస్టిక్ వ్యర్థాలు రక్తంలో కలిసి పోతున్నట్లు తెలిపారు. 1000 మంది రక్తం శాంపిల్ పరీక్ష చెయ్యగా 80 శాతం మంది లో మైక్రో ప్లాస్టిక్ ఉండడం గమనించడం జరిగిందన్నారు. మైక్రో ప్లాస్టిక్ ఉన్న వ్యక్తులలో 25 శాతం మంది క్యాన్సర్ బారిన పడుతున్నట్లు గణాంకాలు వెల్లడించాయి అని పేర్కొన్నారు. ఈ ఏడాది ఐక్య రాజ్య సమితి కొరియా దేశంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ప్లాస్టిక్ పై యుద్ధం నినాదంతో కార్యక్రమం రూపకల్పన చేసినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చీఫ్ కన్జర్వేటివ్ ఫారెస్ట్ మూర్తి, ఇంచార్జీ డిఎఫ్ఓ శ్రీనివాస్, డిఈవో కే. వాసుదేవ రావు, జిల్లా వ్యవసాయ అధికారి ఎస్ మాధవరావు, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి కె.ఎన్. జ్యోతి, ప్రజా ప్రతినిధులు, ఫారెస్ట్ అధికారులు సిబ్బంది, ఆర్ట్స్ కళాశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# జనసేన ఆధ్వర్యంలో ఘనంగా కూటమి సుపరిపాలన సంబరాలు

### -ముఖ్యఅతిథిగా నగర ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు, కూటమి నాయకులు- మహిళలకు ముగ్గుల పోటీలు, బహుమతులు



**రాజమహేంద్రవరం, జూన్5 (తెలుగురాష్ట్రం ప్రతినిధి):** రాష్ట్ర ప్రజల మద్దతుతో 2024 ఎన్నికల్లో తెలుగుదేశం, జనసేన, భారతీయ జనతా పార్టీ కలసి ఏర్పాటైన కూటమి విజయం సాధించిన అధికారంలోకి వచ్చి సరిగ్గా ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా, రాజమహేంద్రవరం జనసేన పార్టీ ఆధ్వర్యంలో " సుపరిపాలన మొదలై ఏడాది" సంబరాలు జనసేన పార్టీ రాజమండ్రి అధ్యక్షులు వై. శ్రీనివాస్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. జనసేన పార్టీ అధినేత రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పిలువు మేరకు సంక్రాంతి దీపావళిని తలపించే విధంగా మహిళలకు ముగ్గుల పోటీలు, సాయంత్రం నగర వీధుల్లో ప్రమిదలతో దీపాలంకరణ చేసి పెద్ద ఎత్తున బాణాసంచా కాల్చి సుపరిపాలన పట్ల ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి రాజమహేంద్రవరం నగర ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) ముఖ్య అతిథిగా హాజరై కూటమి నాయకులతోపాటు బాణాసంచా కాల్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నేతృత్వంలో దేశ ప్రధాని నరేంద్ర మోడీ సహకారంతో రాష్ట్ర ప్రజలకి సుపరిపాలన అందిస్తూ రాష్ట్రాన్ని అన్ని విధాల అభివృద్ధి వైపు నడిపించే ప్రజా ప్రభుత్వం ఏర్పడి నేటికీ ఏడాది పూర్తి చేసుకోవడం జరిగిందన్నారు. ఈ ఏడాది మొత్తం అధినాయకుడు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ బాధ్యతగా ఒకపక్క అభివృద్ధి కార్యక్రమాలు మరోపక్క సంక్షేమ కార్యక్రమాలు చేసుకుంటూ ముందుకు వెళ్తున్నామన్నారు. స్థానికంగా ఉన్న సమస్యలను కూటమి నాయకుల సహకారంతో ఎక్కడికక్కడ సమర్ధవంతంగా పరిష్కరిస్తున్నామన్నారు. రాజకీయాలకతీతంగా మహిళల పట్ల అనుచితంగా ప్రవర్తించే వారిపై కఠినంగా వ్యవహరిస్తున్నామన్నారు. ఒక వైసిపి పార్టీ మహిళకు అదే పార్టీకి చెందిన నాయకుల నుండి వేధింపులు ఎదురైతే ఆమెని సోదరిగా భావించి కూటమి ప్రభుత్వం ఆమెకు అండగా నిలబడిందని స్థానికంగా జరిగిన సంఘటన గుర్తు చేశారు. కూటమి అధికారంలోకి రాగానే రౌడీషీటర్లను ఏరి పారేసే కార్యక్రమం చేపట్టిందన్నారు. తెలుగుదేశం, జనసేన ఇరు పార్టీలు రాష్ట్రాన్ని వైసీపీ రాక్షస పాలన నుండి విడిపించడానికి రాజమహేంద్రవరం నగరం నుండి కూటమిగా ఏర్పడినందున అందరికంటే రాజమహేంద్రవరం కూటమి నాయకులకు ఎక్కువ బాధ్యత ఉందన్నారు. దానికి తగ్గట్టుగానే రాజమండ్రి చరిత్రను తిరగరాసే విధంగా అత్యధికంగా 70000 పై చీలుకు మెజారిటీతో ప్రజలు కూటమి అభ్యర్థిగా తనను గెలిపించారన్నారు. ఇప్పటికే సూపర్ సిక్స్ ప్రధాన హామీలను నెరవేర్చుకుంటూ జూన్ 12 తారీఖున తల్లికి వందనం పథకంలో భాగంగా ప్రతి బిడ్డకు 15000 చొప్పున తల్లుల ఖాతాలో జమ చేయడం జరుగుతుందన్నారు. అదేవిధంగా ఆగస్టు 15న ఉచిత బస్సు ప్రయాణాన్ని మహిళలకు ప్రారంభిస్తున్నామన్నారు. వెన్నుపోటుకు గొడ్డలి వేటుకు బ్రాండ్ అంబాసిడర్ జగన్మోహన్ రెడ్డి అని విమర్శించారు. వైసీపీ చేసే కార్యక్రమాలకు జండాలు మోసేందుకు కూడా కార్యకర్తలు కరువయ్యారని ఎద్దేవా చేశారు. వై. శ్రీనివాస్ మాట్లాడుతూ గత ప్రభుత్వం నత్తనడకన సాగించిన పోలవరం ప్రాజెక్టును కూటమి ప్రభుత్వం తిరిగి వేగవంతం చేయడం, అమరావతికి అభివృద్ధికి రూ.15,000 కోట్లు కేంద్రం మంజూరు చేయడం, ఉద్యోగ క్యాలెండర్ విడుదల, డి. ఎస్సి ప్రకటనతో నిరుద్యోగులకు భరోసా కలిగించడం వంటి చర్యలు కూటమి ప్రభుత్వ పనితీరును సూచిస్తున్నాయని తెలిపారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పంచాయతీరాజ్ శాఖలో ఒకేరోజు 13,326 గ్రామ సభల నిర్వహణతో ప్రపంచ రికార్డు సృష్టించడంతో పాటు రూ.4,500 కోట్లతో గ్రామీణ అభివృద్ధికి శ్రీకారం చుట్టడమై, 15వ ఆర్థిక సంఘం నిధులుగా రూ.750 కోట్లు నేరుగా పంచాయతీలకు జమ కావడం, ఇంటింటికీ నీటి సరఫరా కోసం జల జీవన్ మిషన్ అమలు తదితర చర్యలు రాష్ట్రంలో గ్రామీణ పునర్నిర్మాణానికి బీజం వేశాయని పేర్కొన్నారు. అనంతరం ముగ్గుల పోటీలు మొదటి విజేతకు బీరువా, రెండో విజేతకు గ్రైండర్, మూడవ విజేతకు డ్రెస్సింగ్ టేబుల్, పాల్గొన్న వారికి కన్సలేషన్ బహుమతులు ఎమ్మెల్యే ఆదిరెడ్డి చేతుల మీదగా అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు, టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గన్నికృష్ణ, టిడిపి నాయకులు యెర్రా వేణుగోపాల రాయుడు, మజ్జి రాంబాబు, బిజెపి నాయకులు అడబాల, కొల్లువెలసి హారిక, రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్ గంటా స్వరూప, వీర మహిళలు ప్రియా సౌజన్య, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు

### -జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత



**రాజమహేంద్రవరం, జూన్ 05(తెలుగురాష్ట్రం ప్రతినిధి):** పర్యావరణ పరిరక్షణ కు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా న్యాయాధికారి సంస్థ చైర్మన్ , జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత అన్నారు. గురువారం ఉదయం జిల్లా కోర్టు ఆవరణలో డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీ సెస్ అథారిటీ ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవ శు భాకాంక్షలు తెలియ జేస్తూ జెండా ఊపి ర్యాలీ ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత మాట్లాడుతూ రాజ్యాంగం ద్వారా వచ్చిన ప్రాథమిక హక్కులే కాకుండా ప్రకృతిని కాపాడే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. సగటున ప్రతి ఇంట్లో విద్యుత్తు, నీరు, వంట గ్యాస్ దుర్వినియోగం చేస్తున్నట్టు అధ్యయనాలు ద్వారా తెలిసిందన్నారు. అలా ప్రకృతి వనరులను దుర్వినియోగం చేయకుండా ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. ప్లాస్టిక్ వినియోగం తగ్గించే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రజలందరికీ హితవు పలికారు. భవనాలు పడగొట్టేటప్పుడు చెట్లు పడగొట్టకుండా చెట్టును సంరక్షణ విషయంలో కొమ్మలు నరికితే, చెట్లు బతికే అవకాశం ఉంటుందని తెలిపారు. ఎస్పీ కార్యాలయంలో రోటరీ క్లబ్ వారి సహకారంతో వైద్యం చేయిస్తే, ఆ చెట్టు చిగురు వేసి మహా వృక్షంగా ఎదిగిందని తెలిపారు. మనసా వాచా ప్రతి ఒక్కరూ పర్యావరణాన్ని రక్షిస్తే, ప్రజలు రోగాల బారిన పడకుండా అవి మనల్ని రక్షిస్తాయన్నారు. హైకోర్టు సుప్రీంకోర్టు వారి ఆదేశాలపై చెట్లు నాటడం జరుగుతోందని ఆమె తెలిపారు. ప్రకృతి వనరులు కూడా మన సంపద కేవలం డబ్బు మాత్ర మే జాగ్రత్త చేసుకోవడం కాకుండా ప్రకృతి, పర్యావరణాన్ని పరిరక్షించడం కూడా మనందరి బాధ్యతాన్ని అన్నారు. మొక్కలు పెంచండి పర్యావరణాన్ని కాపాడండి, ప్లాస్టిక్ వినియోగం తగ్గించండి వంటి స్లొగన్స్ కి పరిమితం కాకుండా క్రియ రూపంలో మన చర్యలు ఉంటేనే పర్యావరణం బావుంటుందని తెలిపారు. పర్యావరణ దినోత్సవం సందర్భంగా డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ వారిచే ఎస్ కే వి టి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన వక్తృత్వ, చిత్ర లేఖన పోటీల్లో విజేతలకు జిల్లా జడ్జి గంధం సునీత చేతుల మీదుగా బహుమతి ప్రధానం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ అధికార సంస్థ కార్య దర్శి ఎన్. శ్రీలక్ష్మి, ఆర్డిఓ ఆర్ కృష్ణ నాయక్, అర్బన్ రేంజ్ డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ స్కూల్స్ బి. దిలీప్ కుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయు లు, వివిధ శాఖల అధికారులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొ న్నారు. పర్యావరణ పరిరక్షణ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకి బహుమతులు, ధ్రువపత్రాలు అందచేశారు.

# 2025లో ఆర్సీబీ ప్లేయర్లకు ఒక్క వ్యక్తిగత రికార్డ్ కూడా లేదు!

## ఆ అవార్డులు అందుకున్న ప్లేయర్లు వీరే..

**2025 ఛాంపియన్‌గా ఆర్సీబీ నిలిచిన విషయం తెలిసిందే. దాదాపు 17 ఏళ్లుగా తీరని కలను ఆర్సీబీ 18వ ఐపీఎల్ ఎడిషన్‌లో తీరింది. టీమ్ మొత్తం అద్భుత ప్రదర్శన కనబర్చి.. ఆర్సీబీ విజేతగా అవతరించింది. అయితే.. ఆర్సీబీ కప్పు అయితే కొట్టింది కానీ.. వాళ్ల టీమ్ నుంచి ఏ ఒక్క ప్లేయర్ కూడా ఒక్కటంటే ఒక్క వ్యక్తిగత అవార్డు అందుకోలేదు. మరి ఐపీఎల్‌లో ఉండే ఆరెంజ్ క్యాప్, పర్పుల్ క్యాప్, అత్యధిక ఫోర్లు, సిక్సులు కొట్టిన ప్లేయర్లు, అత్యధిక డాట్ బాల్స్ వేసిన బౌలర్, క్యాప్ ఆఫ్ ది సీజన్ అవార్డు ఎవరికి వచ్చిందో తెలుసుకుందాం..**



ఐపీఎల్ 2025 సీజన్ కి గాను సూర్యకుమార్ యాదవ్ (ముంబై ఇండియన్స్) అత్యంత విలువైన ఆటగాడిగా నిలిచాడు. మోస్ట్ వ్యాల్యూబుల్ ప్లేయర్ ఆఫ్ ది సీజన్ అవార్డు సూర్యకే వచ్చింది. అలాగే ప్లేయర్ ఆఫ్ ది సీజన్ అవార్డు కూడా సూర్యనే కైవసం చేసుకున్నాడు. అత్యధిక రన్స్ చేసిన ప్లేయర్‌కు ఇచ్చే ఆరెంజ్ క్యాప్ మాత్రం సాయి సుదర్శన్ (గుజరాత్ టైటాన్స్) సొంత చేసుకున్నాడు. ఈ సీజన్‌లో సాయి సూపర్ బ్యాటింగ్‌తో 759 పరుగులు చేశాడు.

ఈ సీజన్‌లో క్యాచ్ ఆఫ్ ది సీజన్ అంటే సన్‌రైజర్స్ హైదరాబాద్ ఆటగాడు కమిందు మెండిస్ పట్టిన క్యాచ్. సీఎస్‌కేతో జరిగిన మ్యాచ్‌లో హర్షల్ పటేల్ బౌలింగ్‌లో డెవాల్డ్ బ్రెవిస్ కొట్టిన భారీ షాట్‌ను గాల్లో పక్షిలా ఎగుతురుతూ మెండిస్ అద్భుతమైన క్యాచ్ అందుకున్నాడు. సో.. ఐపీఎల్ 2025 గాను క్యాచ్ ఆఫ్ ది సీజన్ అవార్డు అందుకున్నాడు. ఇక అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా ప్రసిద్ధ్ కృష్ణ (గుజరాత్ టైటాన్స్) పర్పుల్ క్యాప్ అందుకున్నాడు. ఈ సీజన్‌లో ప్రసిద్ధ్ 25 వికెట్లు పడగొట్టాడు.

ఐపీఎల్ 2025 సీజన్‌కు గాను ఎమర్జింగ్ ప్లేయర్ ఆఫ్ ది సీజన్ అవార్డును సాయి సుదర్శన్ (గుజరాత్ టైటాన్స్) అందుకున్నాడు. అలాగే ఈ సీజన్‌లో డాట్ బాల్స్ వేసిన బౌలర్‌గా మొహమ్మద్ సిరాజ్ (గుజరాత్ టైటాన్స్) నిలిచాడు. ఈ సీజన్‌లో అద్భుతంగా బౌలింగ్ చేసిన సిరాజ్ ఏకంగా 144 డాట్ బాల్స్ వేశాడు. ప్రతి డాట్ బాల్‌కు బీసీసీఐ మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టిన విషయం తెలిసిందే. సో.. ఆ విధంగా పర్యావరణానికి మేలు చేసిన అవార్డును సిరాజ్ గెలుచుకున్నాడు.

ఈ సీజన్‌లో అత్యధిక సిక్సులు కొట్టిన బ్యాటర్‌గా నికోలస్ పూరన్ (లక్నో సూపర్ జెయింట్స్) అవార్డు అందుకున్నాడు. ఈ సీజన్‌లో పూరన్ తన భీకర బ్యాటింగ్‌తో ఏకంగా 40 సిక్సులు బాదేశాడు. ఇక ఫోర్ల విషయానికి వస్తే.. 88 ఫోర్లు కొట్టిన సాయి సుదర్శన్ (గుజరాత్ టైటాన్స్) ఈ ఏడాది అత్యధిక ఫోర్లు కొట్టిన బ్యాటర్‌గా అవార్డు తీసుకున్నాడు.

# పోలీసులు వద్దని మొత్తుకున్నా వినని ఆర్సీబీ యాజమాన్యం !

**RCB 2025 IPL టైటిల్ గెలుపును జరుపుకునేందుకు బెంగళూరులో ఉరేగింపు జరగాలని ప్లాన్ అయింది. పోలీసుల కఠిన హెచ్చరికలను ఆర్‌సిబి యాజమాన్యం పట్టించుకోకపోవడం కారణంగా చిన్నస్వామి స్టేడియం వెలుపల ఘనంగా జరిగిన వేడుకలో భారీ కలహం జరిగింది. ఈ సంఘటనలో కనీసం 11 మంది ప్రాణాలు పోయి సామాజిక ఆందోళన రేగింది. పోలీసుల సూచనల్ని మర్యాదగా తీసుకుని భద్రతా చర్యలను మెరుగుపర్చాల్సిన అవసరం స్పష్టం అయ్యింది. భవిష్యత్తులో ఇలాంటి విషమ పరిస్థితుల నివారణకు కఠిన నియమాలు అమలు చేయాలి.**



రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు 2025 ఇండియన్ ప్రీమియర్ లీగ్ టైటిల్ విజయం అనంతరం నిర్వహించాల్సిన విజయోత్సవ ఊరేగింపును పోలీసులు ఆపాలని కఠిన హెచ్చరికలు జారీ చేయడం అత్యంత విషాదకర పరిణామాలకు దారి తీసింది. బెంగళూరు ఎం చిన్నస్వామి స్టేడియం వెలుపల భారీ తోపులాటలో కనీసం 11 మంది ప్రాణాలు కోల్పోవడం సాంఘిక చైతన్యానికి పటాకీలా వలిగింది. ఆర్‌సిబి విజయానికి అభిమానులు ఉత్సాహంగా స్పందించగా, బుధవారం సాయంత్రం జరగనున్న ఊరేగింపుకు ముందే నగరం గుమి గూడిపోయింది. ఉదయం నుంచే అభిమానులు స్టేడియం చుట్టూ సేకరమైన నేపథ్యంలో, భారీ గందరగోళం, ట్రాఫిక్ సమస్యలు పెరిగాయి. పోలీసులు, ట్రాఫిక్ అధికారులు అనేకసార్లు సోషల్ మీడియాలో అప్రమత్తం చేస్తూ, ఊరేగింపును నిర్వహించకూడదని, భద్రత చర్యలను పక్కాగా తీసుకోవాలని హెచ్చరించారు. బెంగళూరు విధానసౌధం నుంచి చిన్నస్వామి స్టేడియం వరకు బహిరంగ బస్సు సర్వీసులను కూడా నిరోధించారు. డెక్కన్ హెరాల్డ్ నివేదిక ప్రకారం, RCB యాజమాన్యం, రాష్ట్ర ప్రభుత్వం కూడా భావోద్వేగాలు చల్లబడే వరకు వేడుకలను వాయిదా వేయాలని కోరినట్లు తెలుస్తోంది. ఫ్రాంచైజీ మంగళవారం రాత్రి నుండి ప్రభుత్వంతో కలిసి బుధవారం జరగనున్న ఈ వేడుకలను నిలిపివేయాలని, బదులుగా వచ్చే ఆదివారం పూజా కార్యక్రమాలు, విజయోత్సవాలు నిర్వహించాలని సిఫార్సు చేసింది.

ఐపీఎల్ షెడ్యూల్ లోని ఇండో-పాక్ వివాదం కారణంగా క్రీడాకారులు ఇప్పటికే వాయిదా పడిన షెడ్యూల్‌తో ఇబ్బంది పడుతున్నారు. దీంతో, విదేశీ ఆటగాళ్లను వారి అంతర్జాతీయ దర్యాప్తుల కోసం వెంటనే విడుదల చేయాల్సి వచ్చింది. RCB ఫ్రాంచైజీ అధికారుల ప్రకారం, "ఆటగాళ్లు ముఖ్యంగా విదేశీ సభ్యులు ఈ రోజు లేదా రేపు వెళ్లిపోతారని" వారు అంటున్నారు. అందుకే వేడుకలను వాయిదా వేయడం తప్ప మరొక మార్గం లేకపోయింది.

ఒక పోలీసు అధికారి ప్రకారం, "మేము వారి ఆకలిని అర్థం చేసుకున్నప్పటికీ, ఊరేగింపును నిర్వహించడం ప్రమాదకరమే. ప్రజల భద్రత ముఖ్యమైనది, కాబట్టి ఒకే చోటలో, సరైన విధానంతో వేడుకలు జరగాలి. ఆటగాళ్లను స్టేడియంకు తీసుకెళ్లి అక్కడే వేడుకలను పూర్తి చేయాలని చెప్పాం." అని వెల్లడించారు. మంగళవారం ఉదయం 5:30 గంటల వరకు పోలీసులు, కమిషనర్ నుండి కానిస్టేబుళ్ల వరకు వీధుల్లో తపాలా పండిస్తూ, ఘనంగా పనిచేశారు.

ఇది RCB విజయోత్సవ వేడుకలు ప్రతిఫలించాల్సిన సమయంలో, పెద్ద గాంధర్వానికి మారడం రాష్ట్రానికి ఒక పెద్ద ఆందోళనగా మారింది. దీంతో క్రీడాకారులు, అభిమానులు, అధికారులు ఈ పరిస్థితుల నుండి పాఠాలు నేర్చుకుని భవిష్యత్తులో మరింత శ్రద్ధగా, నియమాలు పాటిస్తూ భద్రతా చర్యలను పక్కాగా అమలు చేయాల్సిన అవసరం స్పష్టమైంది.

# ఫైనల్ కి ముందు జోరు ఫామ్ ను కొనసాగిస్తున్న ముంబై ముద్దుల ఓపెనర్!

**ముంబై ఇండియన్స్ తరపున ఐపీఎల్ 2025లో మెరిసిన రికెల్టన్, WTC ఫైనల్‌కు ముందు జింబాబ్వేతో వార్మప్ మ్యాచ్‌లో అర్ధశతకంతో మెరిశాడు. లార్డ్స్ వేదికగా ప్రారంభమయ్యే ఫైనల్‌కి అతను కీలక ఓపెనర్‌గా దక్షిణాఫ్రికాకు ప్రాతినిధ్యం వహించనున్నాడు. ప్రోటీస్ జట్టు తమ విజయ అవకాశాలు మెరుగుపరచేందుకు లెజెండ్ స్టువర్ట్ బ్రాడ్‌ను కన్సల్టెంట్‌గా తీసుకుంది. రికెల్టన్ ఫామ్, బ్రాడ్ అనుభవం దక్షిణాఫ్రికా జట్టు ఆశల్ని మరింత పెంచుతున్నాయి.**

IPL 2025లో మెరిసిన ముంబై ఇండియన్స్ ఆటగాడు ర్యాన్ రికెల్టన్, ఇప్పుడు ICC వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్ 2025కి ముందు జింబాబ్వేతో జరిగిన వార్మప్ మ్యాచ్‌లో అద్భుతంగా అర్ధశతకం సాధించి ప్రోటీస్ జట్టుకు అతను ఎంత కీలకమో మరోసారి రుజువు చేశాడు. ఐపీఎల్‌లో తొలి సీజన్‌నే ఆడుతూ ?1 కోటి విలువైన రిక్రూట్‌గా ముంబై ఇండియన్స్ బ్యాటింగ్ ఆర్డర్‌ను నడిపించిన రికెల్టన్, మొత్తం 14 మ్యాచ్‌లలో 388 పరుగులు చేసి మూడు అర్ధశతకాలు సాధించాడు. అత్యధికంగా 62లి స్కోరు నమోదు చేసిన ఈ ఎడమచేతి ఆటగాడు, 30 సగటుతో 150 స్ట్రైక్ రేట్‌తో ఆటను చక్కగా మలచాడు.

ఈ IPL ఫామ్‌ను కొనసాగిస్తూ, లార్డ్స్‌లో జింబాబ్వేపై జరిగిన వార్మప్ మ్యాచ్‌లో కూడా అర్ధశతకంతో మెరిశాడు. ప్రారంభ ప్రారంభంలో క్యాన్ డ్రాప్ అయినా, ఆ ఆనందాన్ని సద్వినియోగం చేసుకున్న రికెల్టన్ 62 పరుగులతో తన నైపుణ్యంతో సమర్థించుకున్నాడు. 28 ఏళ్ల ఈ యువ ఆటగాడు ఇప్పుడు లార్డ్స్‌లో జరగబోయే WTC ఫైనల్‌కి దక్షిణాఫ్రికా కంపెనీ ఓపెనర్‌గా భారీ బాధ్యతను భుజాలపై వేసుకుంటున్నాడు. జూన్ 11 నుంచి ఆస్ట్రేలియాతో ప్రారంభమయ్యే ఈ పలు ఆశల పోరులో ప్రోటీస్ తమ తొలి టైటిల్ గెలవాలని లక్ష్యంగా పెట్టుకోగా, ఆస్ట్రేలియా గత సారి భారత్‌ను ఓడించి టైటిల్ గెలుచుకున్న నేపథ్యంలో, టైటిల్‌ను నిలబెట్టుకోవాలనే ఉద్దేశంతో బరిలోకి దిగుతోంది. దక్షిణాఫ్రికా తన తుది సన్నాహకాల్లో భాగంగా క్రికెట్ దిగ్గజం స్టువర్ట్ బ్రాడ్‌ను కన్సల్టెంట్‌గా నియమించింది. 2023లో అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు చెప్పిన బ్రాడ్, జూన్ 9న లార్డ్స్ వేదికగా ప్రోటీస్ శిక్షణ శిబిరానికి హాజరయ్యే విధంగా ఏర్పాట్లు జరిగాయి. అతని విలువైన అనుభవం, ముఖ్యంగా టెస్ట్ ఫార్మాట్‌లో 600కి పైగా వికెట్లు తీసిన బ్యాక్‌గ్రౌండ్ దృష్ట్యా, కెప్టెన్ టెంబా బావుమా సారథ్యంలో ఆస్ట్రేలియాపై విజయాన్ని సాధించేందుకు కీలకంగా మారనుంది. ఈలా IPLలో మంచి ఫామ్‌తో రికెల్టన్, అలాగే బ్రాడ్ వంటి అనుభవజ్ఞుల మద్దతుతో WTC ఫైనల్‌లో దక్షిణాఫ్రికా జట్టు తన స్థాయిని చాటేందుకు సిద్ధమవుతోంది.

# బెంగళూరు తొక్కిసలాట..

## సీఎం, డిప్యూటీ సీఎంపై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు!





**ఆర్సీబీ ఐపీఎల్ ట్రోఫీ విజయోత్సవంలో బెంగళూరులో తొక్కిసలాట సంభవించి 11 మంది మరణించారు. విధాన సౌధ వద్ద జరిగిన సత్కారం, చిన్నస్వామి స్టేడియం వద్ద జరిగిన వేడుకలకు భారీ జనం తరలిరావడం వల్ల ఈ దుర్ఘటన జరిగింది. దీనిపై సామాజిక కార్యకర్త పోలీసులకు ఫిర్యాదు చేశారు.**

18 సంవత్సరాల నిరీక్షణ తర్వాత ఆర్సీబీ ట్రోఫీ గెలిచింది. దీంతో బెంగళూరులోని విధాన సౌధా, చిన్నస్వామి స్టేడియంలో వేడుకలు నిర్వహించారు. ఈ సెలబ్రేషన్స్ చూసేందుకు ఆర్సీబీ అభిమానులు భారీ సంఖ్యలో తరలిరావడంతో ఈ విజయోత్సవం విషాదంగా మారింది. స్టేడియం వద్ద జరిగిన తొక్కిసలాటలో 11 మంది మరణించారు. ఈ భయంకరమైన విషాదం నేపథ్యంలో ఇప్పటివరకు ఒక్క ఎఫ్ఐఆర్ కూడా నమోదు కాలేదు. సామాజిక కార్యకర్త స్నేహమయి కృష్ణ ముఖ్యమంత్రి సిద్ధరామయ్య , డీకే శివకుమార్ సహా కెఎస్సిఎ అధికారులపై కబ్బన్ పార్క్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ప్రజల్లో ఉన్న ఎమోషన్‌ను రాజకీయ లబ్ధి కోసం వాడుకునేందుకు విధాన సౌధ ముందు %=జదీ% ఆటగాళ్లను సత్కరించడం, చిన్నస్వామి స్టేడియంలో వారి విజయాన్ని జరుపుకోవాలనే తొందరపాటు నిర్ణయం, సరైన భద్రతను నిర్లక్ష్యం చేయడం వలన సుమారు 11 మంది మరణించారు.

30 మందికి పైగా గాయపడ్డారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ విషాదానికి కారణమైన ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఉప ముఖ్యమంత్రి డి.కె. శివకుమార్, కర్ణాటక రాష్ట్ర క్రికెట్ బోర్డు ఆఫీస్ బేరర్లు మరియు ఇతరులపై భారత శిక్షాస్మృతిలోని సెక్షన్ 106 కింద కేసు నమోదు చేసి, తగిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అభ్యర్థించారు. తొక్కిసలాట విషాదం నేపథ్యంలో న్యాయవాది నటరాజ శర్మ కూడా ఈరోజు మధ్యాహ్నం 12.30 గంటలకు విధానసౌధ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయనున్నారు.

ఈ కేసుకు సంబంధించి బెంగళూరులో హెూంమంత్రి డాక్టర్ జి. పరమేశ్వర ఒక ప్రకటన చేస్తూ తొక్కిసలాట ఘటనపై రాష్ట్ర ప్రభుత్వం న్యాయ విచారణకు ఆదేశించిందని ఆయన అన్నారు. ఈ తొక్కిసలాటలో ఇప్పటివరకు 11 మంది మరణించారు. ఈ ఘటనలో 56 మంది గాయపడి చికిత్స పొందుతున్నారు. వీరిలో 46 మంది చికిత్స పొంది డిశ్చార్జ్ అయ్యారు. మిగిలిన 10 మందికి చికిత్స కొనసాగుతోందని తెలిపారు.

# స్టూడెంట్ చేసిన పనికి బలికానున్న గురువు!

**IPL 2025లో LSG జట్టు రెండోసారి ప్లేఆఫ్ వెనుకబడింది, ఫలితంగా జహీర్ ఖాన్ కోచ్‌గా కొనసాగడంపై అనిశ్చితి నెలకొంది. కెప్టెన్ రిషబ్ పంత్ మంచి బ్యాటింగ్ ప్రదర్శన చూపకపోవడం జట్టుకు హానికారి అయింది. మేనేజ్‌మెంట్ జహీర్‌ను మాత్రమే కాక, కోచింగ్ సిబ్బందిపై సమగ్రంగా పరిశీలన చేస్తోంది. 2026 సీజన్‌కు కొత్త కోచింగ్ దృక్పథంతో మార్పులు రాబోవచ్చని సూచనలు ఉన్నాయి.**



ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2025 సీజన్ ముగిసిన తర్వాత లక్నో సూపర్ జెయింట్స్ మెంటర్ జహీర్ ఖాన్ మీద ఉన్న ఒప్పందం పునరుద్ధరించబడకపోవచ్చనే వార్తలు జోరుగా సాగుతున్నాయి. ఈ సీజన్‌లో LSG మళ్లీ ప్లేఆఫ్‌లోకి వెళ్లలేకపోయింది, అది వరుసగా రెండో సీజన్‌లోనే జరిగిన నిరాశకర పరిణామం. 14 మ్యాచ్‌ల్లో ఆరు విజయాలు సాధించి, ఎనిమిది మ్యాచ్‌ల్లో ఓడిపోయిన LSG 2025 సీజన్ పాయింట్ల పట్టికలో ఏడో స్థానంలో నిలిచింది.

జహీర్ ఖాన్, కెప్టెన్ రిషబ్ పంత్‌తో కలిసి జట్టు పనితీరును మెరుగుపరచడానికి ప్రయత్నించగా కూడా ఫలితాలు ఆశించిన విధంగా రాలేదు. జహీర్‌ను సీజన్ ప్రారంభానికి ఒక సంవత్సర కాలం ఒప్పందంతో నియమించారు, కానీ ఇప్పుడు ఆ ఒప్పందం పునరుద్ధరణ గురించి అస్పష్టత నెలకొంది. క్రిక్‌బజ్ నివేదికల ప్రకారం, అతని పాత్రపై ఎల్ఎస్‌జి మేనేజ్‌మెంట్ లో అసంతృప్తి వున్నది. ముఖ్యంగా, ప్రధాన కోచ్ జస్టిన్ లాంగర్‌తో పోలిస్తే, ఈ సారి దృష్టి ఎక్కువగా జహీర్ ఖాన్ పైనే కేంద్రీకృతమవుతున్నది.

LSG యజమాని సంజీవ్ గోయెంకా క్రికెట్ ఫలితాలపై ఎంతో పెట్టుబడి పెట్టినప్పటికీ, 2025 సీజన్‌లో జట్టు ప్రదర్శన క్షీణంగా ఉండటంతో కోచింగ్ సిబ్బందిపై విమర్శలు ఎదురవుతున్నాయి. జహీర్ ఖాన్‌ను మాత్రమే జట్టు ఫెయిల్‌యర్‌గా చూడటం కష్టం, కానీ మొత్తం జట్టు పనితీరు ఆందోళన కలిగించేది.

రిపోర్టులు తెలిపేది, జహీర్‌కు కెప్టెన్ రిషబ్ పంత్‌తో సన్నిహిత సంబంధం ఉన్నప్పటికీ, ఈ సీజన్‌లో పంత్ బ్యాటింగ్‌లో ప్రదర్శన చూపలేకపోవడం జట్టు కు పెద్ద హాని అయింది. ఇద్దరూ దూకుడుతో, ధైర్యంతో ఆడాలని ప్రోత్సహించినా ఆ వ్యూహం ఆశించిన ఫలితాలు తీసుకొచ్చింది కాదు. ఈ కారణాల వల్ల, %బూ+% 2025 సీజన్ లో సాధించిన పనితీరుపై సీరియస్ ఆలోచనలు జరుగుతున్నాయి. ఇప్పుడు జహీర్ ఖాన్ భవిష్యత్తు LSG కోచ్‌గా పునరుద్ధరించబడే అవకాశంపై అనిశ్చితి నెలకొంది.

జహీర్ ఖాన్ కాంట్రాక్ట్ పునరుద్ధరణకు సంబంధించిన అనిశ్చితి కారణంగా, %బూ+% ఫ్రాంచైజీ మేనేజ్‌మెంట్ తక్షణమే బదిలీలు, కొత్త మార్గదర్శకత్వం తీసుకొనడానికి యోచిస్తోంది. 2025 సీజన్ ఫలితాల ఆధారంగా జట్టు పనితీరును విశ్లేషిస్తూ, మరింత సమర్థవంతమైన కోచింగ్ స్ట్రాటజీ అవసరమని భావిస్తున్నారు. జహీర్‌తో పాటు జట్టు మిగతా సిబ్బందికి కూడా మార్పులు వచ్చే అవకాశం ఉన్నట్లు చెప్పబడుతున్నది. ఇలాంటి పరిస్థితుల్లో, LSGకి 2026 సీజన్ లో మెరుగైన ప్రదర్శన కోసం తాజా దృక్పథంతో కొత్త కోచింగ్ బృందాన్ని ఏర్పాటుచేయడం, ఆటగాళ్లను సరికొత్త ఉత్సాహంతో ప్రేరేపించడం కీలకమవుతుంది.

తెలుగురాష్ట్రం దినపత్రిక



# చిరు-అనిల్ మూవీ ఏం జరుగుతుందంటే..!

అనిల్ రావిపూడి గత చిత్రం సంక్రాంతికి వస్తున్నాం భారీ విజయాన్ని సొంతం చేసుకుంది. మెగాస్టార్ చిరంజీవి, అనిల్ రావిపూడి కాంబోలో రూపొందుతున్న సినిమా షుటింగ్ గత నెలలో ప్రారంభం అయింది. మొదటి షెడ్యూల్ పూర్తి చేసిన మేకర్స్ రెండో షెడ్యూల్‌కి కాస్త సమయం తీసుకుంటారని అంతా భావించారు. చిరంజీవి వయసు రీత్యా, ఇతర కారణాలతో బిజీగా ఉండటం వల్ల షెడ్యూల్‌కి షెడ్యూల్‌కి ఎక్కువ గ్యాప్ తీసుకుంటారు అనే అభిప్రాయం ఉంది. కానీ అనిల్ రావిపూడి దర్శకత్వంలో చేస్తున్న సినిమా విషయంలో చిరంజీవి అవిశ్రాంతంగా సినిమాను చేస్తున్నట్లు తెలుస్తోంది. మొదటి షెడ్యూల్ పూర్తి అయిందో లేదో అప్పుడే తదుపరి షెడ్యూల్‌కి సంబంధించిన ఏర్పాట్లు జరుగుతున్నాయి. త్వరలోనే రెండో షెడ్యూల్ షుటింగ్ ప్రారంభం కాబోతుంది. చిత్ర యూనిట్ సభ్యుల నుంచి అందుతున్న విశ్వసనీయ సమాచారం ప్రకారం జూన్ 7 నుంచి ఈ సినిమా రెండో షెడ్యూల్ ప్రారంభం కాబోతుంది. మొదటి షెడ్యూల్‌ను హైదరాబాద్‌లో నిర్వహించిన మేకర్స్ ఈసారి డెహ్రాడూన్.. ముస్సోరిలో ప్లాన్ చేసినట్లు సమాచారం అందుతోంది. అక్కడ దాదాపుగా 10 నుంచి 12 రోజుల షుటింగ్ జరగనుంది. వాతావరణం అనుకూలిస్తున్న ఈ సమయంలో అక్కడి షెడ్యూల్‌ను ప్లాన్ చేశారు. మరికొన్ని రోజుల తర్వాత అక్కడి వాతావరణం ఇబ్బందికరంగా మారుతుంది అనే ఉద్దేశంతో ఈ షెడ్యూల్‌ను ముందుగానే పూర్తి చేయాలని నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. చిరంజీవితో పాటు నయనతార కూడా ఆ షెడ్యూల్‌లో జాయిన్ కాబోతున్నారు. అనిల్ రావిపూడి గత చిత్రం సంక్రాంతికి వస్తున్నాం భారీ విజయాన్ని సొంతం చేసుకుంది. వెంకటేష్ కెరీర్‌లోనే కాకుండా తెలుగు సినిమా చరిత్రలోనే అత్యధిక వసూళ్లు సొంతం చేసుకున్న ప్రాంతీయ సినిమాగా నిలిచింది. పాన్ ఇండియా రేంజ్‌లో విడుదల కాకుండా కేవలం తెలుగులో మాత్రమే విడుదల అయిన సంక్రాంతికి వస్తున్నాం సాధించిన వసూళ్లు చూస్తే పాన్ ఇండియా సినిమాలు సైతం చిన్నబోవాల్సిందే. ఆ స్థాయిలో వసూళ్లు దక్కించుకున్న సంక్రాంతికి వస్తున్నాం సినిమా తర్వాత అనిల్ రావిపూడి నుంచి సినిమా అనగానే అంచనాలు అదే స్థాయిలో ఉంటాయి. అందుకే చిరంజీవితో చేయబోతున్న సినిమా విషయంలో ఏమాత్రం అశ్రద్ధ లేకుండా అనిల్ రావిపూడి జాగ్రత్తగా ఉన్నాడు.మెగాస్టార్ చిరంజీవి ఇప్పటికే విశ్వంభర సినిమాను ముగించాడు. ఒకటి రెండు రోజుల ప్యాచ్ వర్క్ మాత్రమే బ్యాలన్స్ ఉందని మేకర్స్ అంటున్నారు. ఇంకా ఏమైనా మార్పులు ఉన్నా వారం రోజుల్లో విశ్వంభర సినిమా షూటింగ్ పూర్తి చేస్తారు. అయితే వీఎఫ్ఎక్స్ వర్క్ విషయంలో జాప్యం జరుగుతోంది. ఈ ఏడాది సంక్రాంతికి విడుదల కావాల్సిన ఈ సినిమా అనూహ్య కారణాలతో వాయిదా పడుతూ వచ్చింది. ఈ ఏడాది చివరి వరకు అయినా సినిమా విడుదల అయ్యేనా అంటూ అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. భారీ సోషియో ఫాంటసీ యాక్షన్ థ్రిల్లర్‌గా రూపొందుతున్న విశ్వంభర సినిమాలో త్రిష హీరోయిన్‌గా నటిస్తోంది. మరో నలుగురు ముద్దుగుమ్మలు కీలక పాత్రలో కనిపించబోతున్నారు. విశ్వంభర సినిమా విడుదలైన వెంటనే చిరు-అనిల్ మూవీ విడుదల అయ్యే అవకాశాలు ఉన్నాయి.

# రామ్‌కు '6' ఆఫర్స్.. నెక్ట్స్ ఎవరితో మరి?



టాలీవుడ్ యంగ్ హీరో రామ్ పోతినేనికి ఎలాంటి క్రేజ్ అందరికీ తెలిసిందే. టాలీవుడ్ యంగ్ హీరో రామ్ పోతినేనికి ఎలాంటి క్రేజ్ అందరికీ తెలిసిందే. వర్సటైల్ యాక్టర్ గా మంచి గుర్తింపు సంపాదించుకున్న ఆయన.. క్యారెక్టర్లు, లుక్స్ పరంగా ఎప్పటికప్పుడు డిఫరెన్స్ చూపిస్తుంటారు. విభిన్నమైన కథలు ఎంచుకుంటూ సినిమాలు చేస్తూ ఆడియన్స్ ను అలరిస్తుంటారు. వరుస సినిమాలతో సందడి చేస్తుంటారు. మూవీ రిజల్ట్ తో ఎలాంటి సంబంధం లేకుండా సినిమాల్లో నటిస్తున్న రామ్.. చివరగా డబుల్ ఇస్మార్ట్ తో ప్రేక్షకుల ముందుకు వచ్చారు. పూరీ జగన్నాథ్ దర్శకత్వం వహించిన ఆ మూవీతో భారీ విజయం అందుకుంటారని అంతా అంచనా వేశారు. కానీ అనుకున్నట్లు జరగలేదు. బాక్సాఫీస్ వద్ద డబుల్ ఇస్మార్ట్ మూవీతో అందరినీ నిరాశపరిచారు.అలా సరైన హిట్ కోసం కొంతకాలం వెయిట్ చేస్తున్న హీరో రామ్.. ఇప్పుడు తన మార్గాన్ని మార్చుకున్నారని క్లియర్ గా తెలుస్తోంది. ప్రస్తుతం ఆయన మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి ఫేమ్ పి. మహేష్ తో ఆంధ్ర కింగ్ తాలూకా మూవీని చేస్తున్నారు. శరవేగంగా సినిమా షుటింగ్ జరుగుతుండగా.. త్వరలోనే చిత్రీకరణ పూర్తి అవ్వనున్నట్లు సమాచారం. రీసెంట్ గా మేకర్స్ రిలీజ్ చేసిన గ్లింప్స్ కు సూపర్ రెస్పాన్స్ వచ్చింది. మూవీపై పాజిటివ్ బజ్ కూడా క్రియేట్ అయింది. త్వరలోనే సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. అదంతా ఓకే అయినా.. రామ్ నెక్ట్స్ మూవీ ఏంటన్నది క్లారిటీ లేదు. తన తదుపరి సినిమాను ఇప్పటి వరకు రామ్ అనౌన్స్ చేయలేదు. సంతకం కూడా చేయలేదు. ప్రస్తుతం కొందరు యువ దర్శకులు రామ్ తో చర్చలు జరుపుతున్నట్లు తెలుస్తోంది. ఏకంగా ఆరుగురు యంగ్ డైరెక్టర్స్.. రామ్ కోసం స్క్రిప్ట్ లపై వర్క్ చేస్తున్నారని సమాచారం. మరికొద్ది రోజుల్లో తాము రాసుకున్న కథపై రామ్ తో డిస్కస్ చేయనున్నారని వినికిడి. దీంతో ఇప్పుడు ఆ విషయం సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. నెవ్వర్ బిఫోర్ అనేలా.. రామ్ కు ఇప్పుడు ఆఫర్స్ వస్తున్నట్లు క్లియర్ గా తెలుస్తోంది. డిమాండ్ ఫుల్ గా ఉందని అర్థమవుతోంది. అయితే రామ్.. ఎవరికి గ్రీన్ సిగ్నల్ ఇస్తారన్నది ఇప్పుడు హాట్ టాపిక్ గా మారింది. ముఖ్యంగా ఆయనకు ఇప్పుడు సరైన హిట్ కావాల్సిందే. మరి ఆ ఆరుగురు యువ దర్శకుల్లో ఎవరు ఛాన్స్ అందుకుంటారో వేచి చూడాలి.

# దుబాయ్ వెకేషన్‌లో సమంత..

ప్రముఖ స్టార్ నటి సమంత రూత్ ప్రభు ఇటీవల దుబాయ్‌కి వెళ్లిన విషయం తెలిసిందే. ఒక జ్యువెలరీ బ్రాండ్ లాంచ్ ఈవెంట్‌లో పాల్గొనడానికి అక్కడికి వెళ్లింది. అయితే ఈ వేడుక అనంతరం దుబాయ్ వెకేషన్‌ని ఎంజాయ్ చేస్తుంది ఈ అమ్మాడు.





ఇందుకు సంబంధించిన ఫొటోలను తాజాగా పంచుకుంది. దుబాయ్ ఇసుకు తిన్నెల గురించి సామ్ మాట్లాడుతూ.. ఇక్కడ అంతా చాలా ప్రశాంతంగా ఉంది. ఎలాంటి శబ్దం లేదు, తొందర లేదు కేవలం మనసుకు నచ్చినట్లు మాత్రమే ఉండేందుకు ఇక్కడ చోటుంది.ఈ అద్భుతమైన అనుభూతికి ధన్యవాదాలు అంటూ సామ్ రాసుకోచ్చింది.

## ఫొటో క్లిక్



తాప్సీ పన్ను

# పెళ్లైన తగ్గేదే లే అంటున్న అక్కినేని కోడలు.. నైట్‌వేర్‌లో రచ్చ చేస్తుందిగా..!



తెలుగు రాష్ట్రాల నుండి ఎంతో మంది ముద్దుగుమ్మలు ఇండస్ట్రీకి వస్తున్నారు. కాని అందులో కొందరు మాత్రమే తమ టాలెంట్‌తో నిలబడుతున్నారు. వారిలో తెనాలి అమ్మాయి శోభిత ధూళిపాళ్ల కూడా ఒకరు. ఆరంభంలోనే అందాలతో మాయ చేసిన ఈ చిన్నది.. దేశ వ్యాప్తంగా పేరు ప్రఖ్యాతలు అందిపుచ్చుకుంది. టీనేజ్‌లోనే మోడలింగ్ రంగంలోకి వెళ్లిన శోభిత 2013లో జరిగిన మిస్ ఇండియా అందాల పోటీల్లో పాల్గొని తృటిలో కిరీటాన్ని చేజార్చుకుంది. ఇక అదే ఏడాది మిస్ ఎర్త్ ఇండియా అందాల పోటీల్లోనూ కంటెస్టెంట్‌గా పాల్గొంది. దాంతో శోభితకు అంతర్జాతీయ స్థాయిలో మంచి గుర్తింపు లభించింది.'రామన్ రాఘవ్ 2.0' అనే హిందీ చిత్రంతో నటిగా మారిన ఈ ముద్దుగుమ్మ ఆ తర్వాత 'చెఫ్', 'కళాకంది' వంటి బాలీవుడ్ చిత్రాలలో నటించింది. ఇక అడివి శేష్ 'గూఢచారి' మూవీతో శోభిత ధూళిపాళ్ల టాలీవుడ్‌లోకి వచ్చింది. ఈ సినిమాలో తన అందం, పర్‌ఫార్మెన్స్‌తో అదరగొట్టింది. ఈ సినిమా హిట్ అయిన శోభితకి తెలుగులో పెద్దగా అవకాశాలు రాలేదు. చాలా రోజుల తర్వాత 'మేజర్'తో తెలుగు చిత్రంలో కనిపించి మెప్పించిన కూడా..ఎందుకో ఈ అమ్మడికి అవకాశాలు ఇవ్వడం లేదు. శోభిత తన కెరీర్‌లో అదిరిపోయే హాట్ షో చేసింది. అలాగే, రొమాంటిక్ సీన్స్‌లోనూ నటించింది. 'మంకీ మ్యాన్' అనే హాలీవుడ్ మూవీలో ఈ చిన్నది వేశ్య పాత్రలో కనిపించింది.గ్లామర్ షోకు చిరునామాగా శోభిత ధూళిపాళ్ల ఎన్నో ఏళ్లుగా రచ్చ చేస్తుంది. అక్కినేని నాగ చైతన్యని వివాహం చేసుకొని అక్కినేని కోడలిగా మారాక కూడా శోభిత అందాలను ఆరబోస్తూ రచ్చ లేపుతోంది. ఇందులో భాగంగానే తనదైన గ్లామర్‌ను చూపిస్తూ తీసుకున్న హాట్ హాట్ ఫొటోలు, వీడియోలను సోషల్ మీడియాలో షేర్ చేస్తోంది. తద్వారా ఈ బ్యూటీ తరచూ ట్రెండ్ అవుతూ నేషనల్ వైడ్‌గా హాట్ టాపిక్‌గా నిలుస్తూ ఉంటుంది. శోభిత ధూళిపాళ్ల తాజాగా తన సోషల్ మీడియా ఖాతాలో నైట్ వేర్ డ్రెస్ ధరించి రచ్చ లేపుతుంది. శోభిత షేర్ చేసిన ఫొటోలకు నెటిజన్ల నుంచి భారీ రెస్పాన్స్ వచ్చి పిక్స్ వైరల్‌గా మారుతున్నాయి.

# 'షష్టిపూర్తి'.. అభినందనీయ ప్రయత్నం : ఇళయరాజా



'మా 'షష్టిపూర్తి' చిత్రానికి ఇంత క్రేజ్, గుర్తింపు లభించడానికి ప్రధాన కారణం ఇళయరాజా. ఆయన ప్రోత్సాహాన్ని జీవితాంతం గుర్తు పెట్టుకుంటాను. ఇదే ఊపుతో మా ఆయి క్రియేషన్స్ బ్యానర్‌లో మరిన్ని మంచి సినిమాలు తీస్తాను. హీరోగా, నిర్మాతగా చాలా వృద్ధిలోకి వస్తావని ఆయన నన్ను మనస్ఫూర్తిగా ఆశీర్వదించారు. ఇంతకన్నా నాకేం కావాలి' అని హీరో, నిర్మాత రూపేష్ ఆనందం వ్యక్తం చేశారు. రాజేంద్ర ప్రసాద్, అర్చన, రూపేష్, ఆకాంక్ష ప్రధాన పాత్రల్లో మా ఆయి క్రియేషన్స్ బ్యానర్ పై రూపేష్ నిర్మించిన చిత్రం 'షష్టిపూర్తి'. పవన్ ప్రభ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రం మే 30న విడుదలై, విశేష ప్రజాదరణతో బ్లాక్‌బస్టర్ విజయాన్ని సొంతం చేసుకుంది. ఇళయరాజా పుట్టిన రోజు సందర్భంగా చెన్నై వెళ్లి మరీ ఆయనకు 'షష్టిపూర్తి' బృందం శుభాకాంక్షలు తెలియజేసింది. ఇళయరాజాకు రాజేంద్ర ప్రసాద్ పుష్పాభిషేకం చేశారు. ఈ సందర్భంగా రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ, "ఏప్రిల్ 1 విడుదల', ' ప్రేమించు పెళ్ళాడు' చిత్రాల్లోని పాటల్ని పాడితే, 'బాగా పాడుతున్నావ్ ప్రసాద్'అని మెచ్చుకున్నారు. ఈ సినిమాకి ఇంత గుర్తింపు రావడానికి కూడా ఇళయరాజానే కారణం' అని అన్నారు. రాజేంద్ర ప్రసాద్, రూపేష్, పవన్ ప్రభ, పాటల రచయిత చైతన్య ప్రసాద్, కెమెరామెన్ రామ్‌తో ఇళయరాజా ముచ్చటించి, 'షష్టిపూర్తి' లాంటి మంచి ప్రయత్నం చేసినందుకు అభినందించారు.

TELUGU RASTRAM . Printed, Published and Owned by A.RAJASEKHAR. Printed at Ajay Sri Printers, D.No. 4/151, Aithabathulavari centre, S.Yanam, Uppalaguptam Mandal, Dr B.R. ambedkar konaseema Dist, A.P Published at D.No. 4-151, Aithabathulavari Centre, S.Yanam, Uppalaguptam Mandal, Dr B.R. ambedkar konaseema Dist, A.P. Editor: A.RAJASEKHAR, . RNI NO. APTEL/2016/66202, email: telugurastram2016@gmail.com, Phone No. 8074368339